1 St Happy Work Anniversary. Year

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

సంపుటి : 2 సంచిక : 136 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 30 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 136 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 30 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-








షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు          తెలుగు దినపత్రిక




సంపుటి : 2   సంచిక : 136  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  ఆదివారం 30 మార్చి 2025 పేజీలు 8  : వెల 5/-    ఒంగోలు

VOLUME : 02  ISSUE : 136 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE  Sunday 30 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-




# కార్యకర్తలకు, నాయకులకు సెల్యూట్ చేస్తున్నా...

- తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా...
- తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా...
- తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా...
- టీడీపీని లేకుండా చేయాలనుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయారు: చంద్రబాబు
- మంగళగిరి ఎన్టీఆర్ భవన్ లో వేడుకలు
- హాజరైన పార్టీ అధినేత చంద్రబాబు
- పార్టీకి మనం అందరం వారసులం... నేను టీమ్ లీడర్ మాత్రమే అన్న చంద్రబాబు

**అమరావతి**

టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, చంద్రబాబు నాయుడు 43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ..మన తెలుగుదేశం పార్టీ అని, 'అన్న' నందమూరి తారకరామారావు దివ్య ఆశీస్సులతో... సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణమేనని సీఎం చంద్రబాబు అన్నారు. పీకపై కత్తిపెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం అని అన్నారు.

నేడు (మార్చి 29) తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జాతీయ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ శ్రేణులకు ప్రత్యేక సందేశం వెలువరించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన వేడుకలకు చంద్రబాబు హాజరయ్యారు. చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర హోంమంత్రి అనిత, ఇతర నేతలు పార్టీ జెండాను ఎగురవేసి, ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ... ఒక మహనీయుడి విజన్ కు ప్రతిరూపమే తెలుగుదేశం పార్టీ అని అభివర్ణించారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ... పార్టీ పెట్టిన 9 నెలలకే అధికారం దక్కించుకున్న ఏకైక పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. అనేక విప్లవాత్మక పథకాలతో పేదల సంక్షేమానికి నాంది పలికిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. అటువంటి చారిత్రాత్మక పార్టీకి మనందరం వారసులం... నేను టీమ్ లీడర్ ను మాత్రమే అని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీని లేకుండా చేయాలని చాలామంది చాలా - మిగతా3లో



## ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతించొద్దు

- ప్రధానికి రాహుల్ లేఖ
- పర్యావరణపరంగా ఎదురయ్యే పరిణామాలను పరిగణనలోకి తీసుకోకుండా, కోస్తాతీర కమ్యూనిటీల తీవ్ర నిరసలను పట్టించుకోకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌ను టెంటర్లు పిలవడం సరికాదు
- ఆఫ్‌షోర్ మైనింగ్‌తో తాము జీవనోపాధి కోల్పోతామంటూ లక్షలాది మంది లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు

## ఎత్తిన పసుపు జెండా దించని
# సైన్యమే మన బలం!

- కార్యకర్త గుర్తింపు కోసం ఇంటా, బయటా పోరాడతా
- పనిచేసే వారికే పదవులు ఇవ్వాలన్నది మా విధానం
- పార్టీలో యువరక్తం నింపేందుకు సహకరించండి
- సంక్షేమ సారథి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న
- టిడిపి ఆవిర్భావ సభలో ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**అమరావతి:**

పసుపు జెండా మనకు ఎమోషన్%ొ%43 ఏళ్ల ప్రయాణం లో ఎన్నో విజయాలు చూసాం, మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం.. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా మాత్రం దించని కేడర్ మనకు మాత్రమే సొంతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం, మొదటి గెలుపు ఒక చరిత్ర. రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది మనకే సాధ్యం. మూడు అక్షరాలు - మిగతా3లో



## టీడీపీలో వారికి సముచిత స్థానం..

- కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి
- కూటమి ప్రభుత్వ ఆలోచనలు ప్రజలకు వివరించాలి
- దేశ చరిత్రలో ఎన్నో పార్టీ వచ్చాయని.. పోయాయి కానీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పార్టీ టీడీపీ
- తెలుగుదేశం పార్టీ తనకు కన్నతల్లితో సమానం

**ఢిల్లీ:**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని.. కూటమి ప్రభుత్వ ఆలోచనలు ప్రజలకు వివరించాలని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు సీఎం చంద్రబాబు టీడీపీలో సముచిత స్థానం - మిగతా3లో


## పాఠకులకు, శ్రేయోభిలాషులకు, ప్రకటనకర్తలకు ఉగాది శుభాకాంక్షలు



**సెలవు**

ఉగాది సందర్భంగా కార్యాలయానికి ఆదివారం సెలవు.
కావున సోమవారం పత్రిక వెలువడదు.
పునర్దర్శనం మంగళవారం.


## భారీ ఎన్‌కౌంటర్..

- 20 మంది మావోయిస్టుల మృతి
- గోగుండ అటవీ ప్రాంతంలో కూంబింగ్
- కాల్పుల్లో మావోయిస్టులకు భారీగా నష్టం
- ఘటనా స్థలం నుంచి ఆయుధాలను, పేలుడు పదార్థాలను స్వాధీనం
- కాల్పుల్లో మావోయిస్టు కమాండర్ డీవీసీఎం జగదీష్ మృతి చెందాడని ప్రచారం



## 'స్థానిక 'సంస్థల ఎన్నికల్లో అక్రమాలపై ఈసీ మౌనం ఎందుకు?'




- ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఈసీ కఠిన చర్యలు తీసుకోవాలని
- వీడియోల రూపంలో సాక్ష్యాలు ఉన్నా ఈసీ ఎందుకు మౌనం పాటిస్తుందని
- స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలకు వంతపాడిన అధికారులపై కఠిన చర్యలకు తాము డిమాండ్ చేస్తున్నా
- వైఎస్సార్ సీపీ నేత, మాజీ మంత్రి మేరుగ నాగార్జున

**తాడేపల్లి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఈసీ కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ నేత, మాజీ మంత్రి మేరుగ నాగార్జున డిమాండ్ చేశారు. వీడియోల రూపంలో సాక్ష్యాలు ఉన్నా ఈసీ ఎందుకు మౌనం పాటిస్తుందని ప్రశ్నించారు మేరుగ. ఈరోజు(శనివారం) తాడేపల్లి వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రెస్ మీట్ లో మాట్లాడిన మేరుగ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్రమాలకు వంతపాడిన అధికారులపై - మిగతా3లో

# ఎత్తిన పసుపు జెండా దించని సైన్యమే మన బలం!

-మొదటిపేజీ తరువాయి

తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి. ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. అవి మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం... ఆ ప్రభంజనం పేరే ఎన్టిఆర్.

**కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం**

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి పునాది వేసారు. ఆ ముహూర్తబలం గొప్పది.. పునాది గట్టిది. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన దమ్మున్న నాయకుడు అన్న ఎన్టీఆర్. 43ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత లాంటి కార్యకర్తలు మన ధైర్యం. మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టిడిపి, జై చంద్రబాబు అంటూ ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలు మన పౌరుషం. ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ నుంచి కదలని మంజుల లాంటి కార్యకర్తలు మన దమ్ము. 43ఏళ్లుగా పార్టీకి, పసుపు జెండాకు కాపలా కాస్తున్న పసుపు సైన్యానికి నా పాదాభివందనం.

**తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన ఎన్టీఆర్**

సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు అన్నారు అన్న సిద్ధాంతంతో అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటివరకూ ఎన్నికష్టాలు ఎదురైనా అదే స్ఫూర్తితో పనిచేస్తున్నాం. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్ – దేశానికి అభివృద్ధిని పరిచయం చేసింది మన పేదల పెన్నిధి చంద్రన్న. తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్ – తెలుగువారిని ప్రపంచపటంలో పెట్టింది చంద్రన్న. రూ.2 లకే కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు, మహిళలకు ఆస్తిహక్కు, వృద్ధాప్య పింఛను లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశానికి పరిచయం చేసింది టిడిపి. చదువుకున్న యువతకు సీట్లు ఇచ్చింది టిడిపి. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసింది టిడిపి బిసిలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఇచ్చింది టిడిపి. కుల వివక్ష లేకుండా చేసింది టిడిపి.

**మనకు గల్లీ తెలుసు... ఢిల్లీ తెలుసు!**

మనకి గల్లీ పాలిటిక్స్ తెలుసు – ఢిల్లీ పాలిటిక్స్ తెలుసు. జాతీయ రాజకీయాల్లోనూ సైకిల్ ముద్ర ఉంది. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినా ఎప్పుడూ స్వార్థానికి వాడుకోలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని చెప్పిన ఏకైక పార్టీ టిడిపి. అబ్దుల్ కలాం గారిని రాష్ట్రపతి చేయడం లో మన కృషి ఉంది. జిఎంసి బాలయోగి గారిని పార్లమెంట్ కు మొదటి దళిత స్పీకర్ చేసింది మనమే. అంబేద్కర్ గారికి భారతరత్న రావడంలో కీలకపాత్ర పోషించాం. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికం, ఐటీ రంగాలు, డిజిటల్ పేమెంట్స్ ఇలా అనేక సంస్కరణలు తీసుకురావడం లో కీలక పాత్ర పోషించాం. తెలుగు దేశం జెండా పీకేస్తాం అని ఎంతో మంది వచ్చారు. అలాంటి వారు అడ్రెస్స్ లేకుండా పోయారు.

**అరాచకానికి ఎదురొడ్డాం...ప్యాలెస్ లు బద్దలుగొట్టాం**

2019 వరకూ మనం చూసిన రాజకీయం వేరు, 2019 నుండి 2024 వరకూ మనం చూసిన రాజకీయం వేరు. అయిదేళ్లు గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలనను మనం ఎదుర్కొన్నాం. మన దేవాలయం పై దాడి చేస్తే వెన్నుచూపకుండా ఎదురునిలబడ్డాం. మన అధినేత ఇంటికి తాళ్లు కడితే తాళ్లు తెంచుకొని పోరాడాం. క్లైమోర్ మైన్ల కే భయపడని బ్లడ్ మనది. కామిడీ పీసులకు భయపడతామా? నలుగురు ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం అన్నవారికి ప్రతిపక్ష హోదా లేకుండా ఇంటికి పంపాం. ప్యాలెస్ లు బద్దలు కొట్టాం. 2024 ఎన్నికల్లో మన స్ట్రైక్ రేట్ 94 శాతం. 58 శాతం ఓట్ షేర్. 8 ఉమ్మడి జిల్లాలు క్లీన్ స్వీప్ చేశాం. మొన్న జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 65 శాతం ఓట్ షేర్ సాధించాం. ప్రజలు ప్రజా ప్రభుత్వం కావాలని కోరుకున్నారు. వారి ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది.

**పేదరికం లేని సమాజమే టిడిపి లక్ష్యం**

పేదరికం లేని సమాజమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. రూ.200 పెన్షను రెండు వేలు చేసింది మనమే. ఇప్పుడు నాలుగు వేల పెన్షన్ ఇస్తుంది మనమే. దివ్యాంగులకు రూ.6వేలు, పూర్తిగా మంచానికి పరిమితం అయిన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తుంది మనమే. దీపం పథకం కింద ఉచితంగా సుమారుగా కోటి సిలిండర్లు అందజేశాం. 16,347 పోస్టులతో త్వరలోనే డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే మ్యానిఫెస్టోలో ఇచ్చిన 177 హామీల్లో పూర్తి స్థాయిలో అమలు చేసినవి 55, పాక్షికంగా అమలు చేసినవి 49 అంటే దాదాపు సగానికి పైగా హామీలు అమలయ్యాయి. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారులకు రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం.త్వరలోనే పి4 కార్యక్రమం కూడా ప్రారంభం కాబోతుంది.

**కార్యకర్తలకు తగిన గుర్తింపునిస్తాం**

తెలుగుదేశం పార్టీ లో కార్యకర్తే అధినేత. ఈ మాట నేను ఊరికే అనడం లేదు. దేశంలో కార్యకర్తలకు గౌరవం ఇచ్చే ఒకే ఒక్క పార్టీ టిడిపి. మంచి చేస్తే మెచ్చుకుంటారు. తప్పు చేస్తే తాట తీస్తారు. కోటి సభ్యత్వాలు అనేది ఒక ప్రాంతీయ పార్టీకి అసాధ్యమైన రికార్డు. దాన్ని మనం సాధించాం. కేవలం 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు నమోదు చేశాం. ఏపీలో... 1 కోటి 53 వేల 551 సభ్యత్వాలు, తెలంగాణాలో... 1,78,041 సభ్యత్వాలు.. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు మొత్తం... 1 కోటి 2 లక్షల 35 వేల 857 సభ్యత్వాలు నమోదయ్యాయి. ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాం. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటివరకు సుమారు రూ.140 కోట్లు ఖర్చు చేసింది టిడిపి. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తాం. 2004లో ఫ్యాక్షన్ గొడవల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లలను చదివించి ఉద్యోగాలకు వచ్చేవరకు నిలబడింది చంద్రబాబు. పాదయాత్రలో ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలను కలిశా. ప్రస్తుతం వారు వివిధ కంపెనీల్లో ఉన్నతస్థాయికి చేరారు. దేశ చరిత్రలో ఏ పార్టీలో అది జరగలేదు. అలాంటి నాయకుడు అధ్యక్షుడిగా ఉండటం మన అదృష్టం.

**పనిచేసే వారికి ప్రమోషన్ ఇస్తా**

కార్యకర్తల కోసం నేను బయట ఎంత పోరాడతానో పార్టీలో కూడా అంతే పోరాడతాను. నా లక్ష్యం ఒక్కటే పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, నాయకులను గుర్తించడమే. గ్రామ స్థాయి నాయకుడు రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదగాలి అనేది నా కోరిక. పార్టీ ముందు ఒక ప్రతిపాదన ఉంచాను. రెండు టర్మ్ లు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్ళాలి లేదా ఒక టర్మ్ గ్యాప్ అయినా తీసుకోవాలి. ఇది జరిగితే పార్టీలో కదలిక వస్తుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా 4వసారి పనిచేస్తున్నా. పార్టీలో ప్రక్షాళన నాతోనే మొదలు పెట్టండి. యువకులకు రాజకీయాల్లోకి రావాలనే కోరిక వస్తుంది. నా స్టయిల్ ఒక్కటే... సీనియర్లను గౌరవిస్తా ... పనిచేసే జూనియర్లకు ప్రమోషన్ ఇస్తా. పార్టీ మరో నలభై ఏళ్లు బ్రతకాలి అంటే కొత్త రక్తం ఎక్కించాలి. దానికి అందరి సహకారం కావాలి. పనిచేసిన వారికే పదవి అనేది నా విధానం. నాయకుల చుట్టూ కాదు ప్రజల చుట్టూ తిరిగే వారికే పదవులు ఇస్తాం. పార్టీలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేస్తాం. త్వరలోనే అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నాం.

**రెడ్ బుక్ పేరు చెబితే కొందరికి గుండెపోటు**

ఇక ఎక్కడికి వెళ్లినా అందరూ రెడ్ బుక్, రెడ్ బుక్ అంటున్నారు. రెడ్ బుక్ గురించి నేను మాట్లాడాల్సిన అవసరం లేదు. రెడ్ బుక్ పేరు చెప్పగానే కొంతమందికి గుండెపోటు వస్తుంది. కొంతమంది బాత్ రూం లో జారిపడి చేతులు విరగ్గొట్టుకుంటున్నారు. అర్థం అయ్యిందా రాజా. అధికారంలో ఉన్నాం అని గర్వం వద్దు, ఇగో వద్దు. అందరం కలిసి ప్రజల కోసం పనిచేద్దాం. ప్రజల ఆశీస్సులు ఉంటేనే మనం ఉంటామన్న విషయాన్ని కార్యకర్తలు గుర్తు పెట్టుకోవాలి,

# ప్రజా సేవకు పునరంకితం అవుతామని సంకల్పం చేస్తున్నా...

-మొదటిపేజీ తరువాయి



ప్రయత్నాలు చేశారని, అలాంటి వాళ్లందరూ కాలగర్భంలో కలిసిపోయారని వ్యాఖ్యానించారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా... టీడీపీని ఏమీ చేయలేకపోయారని, పార్టీ పెట్టిన ముహూర్త బలం అటువంటిది అని అన్నారు. చరిత్రలో టీడీపీ నాటి స్వర్ణయుగం అనే రోజులు శాశ్వతంగా వస్తాయని పేర్కొన్నారు. అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి మనస్ఫూర్తిగా పాదాభివందనం చేస్తున్నానని చంద్రబాబు ఉద్వేగభరితంగా ప్రసంగించారు.

"2024 ఎన్నికలు ఒక చరిత్రను సృష్టించాయి. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని నిలబెట్టాలన్న ఆలోచనతో కూటమిగా ఏర్పడ్డాం. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి అఖండ విజయాన్ని సాధించాం. 93 శాతం స్ట్రయిక్ రేట్ తో అద్భుత విజయం నమోదు చేశాం. ఎన్నో ఆటుపోట్లు, సవాళ్లు ఎదురైనా కార్యకర్తలు ధైర్యాన్ని వీడలేదు. నేతలను, పార్టీని ఆర్థికంగా దెబ్బతీసి కుంగదీయాలని ఎన్నో కుట్రలు పన్నారు. ఆస్తులు విధ్వంసం చేసినా ఎవరికీ భయపడలేదు. ప్రతి కార్యకర్త త్యాగాన్ని గుర్తుంచుకుంటాం. కార్యకర్తలు హుషారుగా ఉంటే తెలుగుదేశం పార్టీకి ఓటమి అనేదే ఉండదు" అని చంద్రబాబు పేర్కొన్నారు.

తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా...
తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా...
తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండా...
తెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా...
ఆడపడుచులకు అండగా నిలిచిన జెండా..
రైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా...
సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా... బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా. .. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా... మన పసుపు జెండా... అని, దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదని చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు.. ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తించే పరిస్థితి ఉందని, ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కోటికి పైగా సభ్యత్వాలతో అసాధారణ రికార్డును సృష్టించి.. తెలుగువాడి పౌరుషంలా రెపరెపలాడుతున్న మన తెలుగు దేశం జెండాకు, ఆ జెండా మోస్తున్న కార్యకర్తలకు, నాయకులకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. చారిత్రాత్మక దినమైన నేటి రోజున...ప్రజా సేవకు పునరంకితం అవుతామని సంకల్పం చేస్తున్నానని.. 'జై తెలుగుదేశం...జోహార్ ఎన్టీఆర్' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# సూర్యలంక బీచ్ కు మహర్దశ

**ఒంగోలు :** బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ ప్రాజెక్టుకు కేంద్రం పచ్చ జెండా ఊపింది. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద సూర్యలంక బీచ్ ఫ్రంట్ అభివృద్ధికి 97.52కోట్లు కేటాయించింది. రాష్ట్ర పర్యాటక శాఖ టూరిజం సమర్పించినడీపీఆర్ కు అనుగునంగా ఈ నిధులు కేటాయింపు జరిగింది. సూర్యలంక కు వచ్చే పర్యాటకులు ప్రపంచ స్థాయి పర్యాటక అనుభూతిని పొందేలా ఈ నిధులు ఖర్చు చేస్తామని రాష్ట్ర పర్యాటకమంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ నిధుల్లో పర్యాటకానుభూతిని మెరుగుపరచడానికి, కొత్త అంశాలను రూపొందించేందుకు ?15.43 కోట్లు, షాపింగ్ స్ట్రీట్ అభివృద్ధికి ?4.37 కోట్లు, స్థి పర్యాటక వాహనాల పార్కింగ్ సదుపాయాల కోసం ?7.76 కోట్లు ఖర్చు చేస్తారు. అలాగే బ్యాక్ వాటర్ కోసం ?11.69 కోట్లు, సూర్యలంక ఎక్స్ పీరియన్స్ అభివృద్ధికి ?19.36 కోట్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ?18 కోట్లు వినియోగించనున్నారు.ఇంతకు ముందే అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టుల కోసం కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ 172.34 కోట్లు మంజూరు చేసింది. ఈ ఆమోదంతో, ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక ప్రాజెక్టులకు కేటాయించిన మొత్తం నిధులు ?269.86 కోట్లకు చేరాయి.బాపట్ల జిల్లా సూర్యలంకలోని బీచ్‌కు ఓ ప్రత్యేకత ఉంది. కొత్త రాజధాని అమరావతికే కాదు.. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు కూడా సమీపంలో ఉన్న బీచ్ సూర్యలంక. హైదరాబాద్ నుంచి 320 కిలోమీటర్ల దూరంలో ఇది ఉంది. ఇప్పటికే ఉన్న అద్దంకి–నార్కెట్‌పల్లి హైవేను నర్సరావుపేట వద్ద నుంచి బాపట్లతో కలిపేలా మరో నాలుగు వరుసల హైవేకు ఈ మధ్యనే ఆమోదం తెలిపారు. అది పూర్తైతే... హైదరాబాద్ నుంచి నేరుగా బీచ్‌కు ఫోర్‌లేన్ జాతీయ రహదారి వచ్చేస్తుంది. కోస్తా జాతీయ రహదారిని ఇప్పటికే డవలప్ చేశారు. ఇక బాపట్ల బీచ్ కేవలం సముద్ర తీరం మాత్రమే కాదు. దీంట్లోకి ఓ కెనాల్ కూడా కలుస్తుంది. దాంతో బ్యాక్‌వాటర్ టూరిజం ను కూడా డవలప్ చేయొచ్చు.అమరావతికి సముద్రతీరాన ఉన్న ప్రధాన అట్రాక్షన్ సూర్యలంక. ఇప్పటికే ఇక్కడ టూరిజం శాఖ హరిత రిసార్టులు నిర్వహిస్తోంది. ఇది కాకుండా కొన్ని ప్రైవేట్ రిసార్టులున్నాయి. సూర్యలంకను గ్లోబల్ ఐకానిక్ గా తీర్చిదిద్దాలనే సంకల్పంలో భాగంగా స్కీమ్ ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ పథకం కోసం 101కోట్లకు డీపీఆర్ ఇచ్చింది. ఇందులో బీచ్ ఫ్రంట్ ను అభివృద్ధి చేయడం, లాండ్ స్కేపింగ్, ఫ్లోటింగ్ రెస్టారెంట్, సైక్లింగ్ జాగింగ్ ట్రాక్ ల అభివృద్ధి, సెయిలింగ్ క్లబ్ వంటి అంశాలున్నాయి. బీచ్‌లో ఐకానిక్ ధ్యానమందిరం కన్వెన్షన్ సెంటర్‌ను కూడా ప్రతిపాదించారు. బీచ్‌లో కలిసే కాలువపైన హౌస్ బౌటింగ్, ఫ్లోటొంగ్ రెస్టారెంట్ ను ప్రపోజ్ చేశారు. ఇది కాకుండా సూర్యలంక సమీపంలో ప్రైవేట్ భాగస్వామ్యంలో 650కోట్లతో ఫైవ్ స్టార్ హోటళ్లు, రిసార్టులు వస్తున్నాయని కూడా డీపీఆర్‌లో పేర్కొన్నారు.స్వదేశ్ దర్శన్ 2.0 ప్రాజెక్ట్ కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ చేపట్టిన ఒక పర్యాటక అభివృద్ధి కార్యక్రమం. ఇది స్వదేశ్ దర్శన్ ప్రాజెక్ట్ కి కొత్త రూపం, దీని ద్వారా దేశీయ పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పర్యాటక సర్క్యూట్‌లను అభివృద్ధి చేయడం, స్థానిక ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటం, రోడ్లు, హోటళ్లు, పార్కింగ్, సమాచార కేంద్రాలు వంటి మౌలిక వసతులు కల్పించడం, భారతీయ సంస్కృతి, వారసత్వం, సంప్రదాయాలను ప్రోత్సహించడం వంటివి ఈ ప్రాజెక్టులో చేపడతారు. స్వదేశ్ దర్శన్ 2.0 ప్రత్యేకంగా సమగ్ర పర్యాటక ప్రణాళికపై దృష్టి సారిస్తుంది. ఇందులో రూరల్, ఎకోటూరిజం, ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుంది.

## టీడీపీలో వారికి సముచిత స్థానం..



-మొదటిపేజీ తరువాయి

కల్పించారని ఉద్ఘాటించారు. దేశంలో చరిత్రలో నిలిచిపోయేలా కోటి మంది సభ్యత్వాలతో నడుస్తున్నది అంటే దానికి కారణం యువనేత లోకేష్ అని తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నో పార్టీ వచ్చాయని.. పోయాయి కానీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పార్టీ టీడీపీ అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ తనకు కన్నతల్లితో సమానమని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం చంద్రబాబు ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఉద్ఘాటించారు. టీడీపీ అడ్రస్‌ను సవాల్ చేసిన వ్యక్తులే ప్రస్తుతం చరిత్రలో అడ్రస్ లేకుండా పోయారని అన్నారు. తమ కుటుంబానికి రాజకీయంగా అవకాశాలు కల్పించింది టీడీపీ మాత్రమేనని స్పష్టంచేశారు. కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ రథసారథులని... వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

**జాతీయ రాజకీయాల్లో టీడీపీది కీలక పాత్ర: లావు శ్రీకృష్ణదేవరాయలు**

ఒక ప్రాంతీయ పార్టీగా ఎన్నో విజయాలు సాధించి.. జాతీయ రాజకీయాల్లో టీడీపీ కీలక పాత్ర పోషించిందని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు వ్యాఖ్యానించారు. తెలుగువారికి జాతీయ స్థాయిలో తెలుగుదేశం పార్టీ గుర్తింపు తెచ్చిందని చెప్పారు. ఒక ప్రాంతీయ పార్టీ జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని అన్నారు. ఒక ప్రాంతీయ పార్టీలో కోటిమంది సభ్యత్వాలు తీసుకోవడం సామాన్యమైన విషయం కాదన్నారు. కార్యకర్తలకు కేవలం టీడీపీ పార్టీలో మాత్రమే గుర్తింపు లభిస్తుందని తెలిపారు.రాబోయే కాలంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ కలిసి కష్టపడి పనిచేయాలని సూచించారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని... దానికోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

## 'స్థానిక 'సంస్థల ఎన్నికల్లో అక్రమాలపై ఈసీ మౌనం ఎందుకు?'

-మొదటిపేజీ తరువాయి

కఠిన చర్యలకు తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. ' స్థానిక సంస్థల్లో జరిగిన అక్రమాల్లో ఎలక్షన్ కమిషన్ ఎందుకు మౌనం వహిస్తోంది. ఈసీ మౌనం ప్రజాస్వామ్యానికి చేటు. మున్సిపల్ ఉప ఎన్నికల సమయంలో కూడా అక్రమాలు జరిగాయి. అక్రమాలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకపోవడం దారుణం. దాడులు, దౌర్జన్యాలు చేసినా ఈసీ ప్రేక్షక పాత్ర వహించడం సరిదాదు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి' అని మేరుగ కోరారు.

## గూగుల్‌తో టీటీడి ఒప్పందం

**తిరుమల :** తిరుమల శ్రీనివాసుడిని దర్శించుకునేందుకు భక్తులు నానా కష్టాలు పడతారు. సుదూర ప్రాంతాల నుంచి అక్కడికి వస్తుంటారు. ఒక్కసారి శ్రీవారిని దర్శించుకుంటేచాలని కొందరు అనుకుంటారు. మరికొందరైతే ప్రతీ ఏడాది వెళ్తున్నారు. ప్రతీ రోజూ వేలల్లో భక్తులు అక్కడికి వస్తుంటారు. అయినా గంటల తరబడి భక్తులు క్యూ కాంప్లెక్సుల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.భక్తులకు వేగంగా దర్శనం అయ్యేందుకు టీటీడీ చర్యలు చేపడుతోంది. దీనికి టెక్నాలజీని వినియోగించుకోవాలని భావిస్తోంది. సీఎం చంద్రబాబు సూచన మేరకు గూగుల్‌తో ఒప్పందానికి రెడీ అవుతోంది. టీటీడీ–గూగుల్ మధ్య మరో వారంలో ఒప్పందం జరగనుంది. ఈ ఒప్పందం ప్రకారం తిరుమలకు వచ్చే భక్తుల దర్శనాలతోపాటు వసతి, వివిధ సేవల కోసం గూగుల్ సాయం తీసుకోనుంది.తిరుమలకు ఏ సీజన్‌లో భక్తులు అధికంగా వస్తున్నారు? రద్దీ ఎక్కువగా ఎక్కడ ఉంటోంది? ఏ టైమింగ్ ఎక్కువగా దర్శించుకుంటున్నారు? అనే సమాచారం టీటీడీ తెలియనుంది. అందుకు అనుగుణంగా గూగుల్ తన సేవలు అందించనుంది. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేసుకోవడానికి వీలవుతుంది.దర్శనానికి సంబంధించిన విధివిధానాలు, డ్రెస్ కోడ్, స్థానికంగా అనుసరించాల్సిన నియమాల గురించి ఏఐ సాయంతో భక్తులు తెలుసుకోవడం ఇక ఈజీ అవుతుంది. దేశ విదేశాల నుంచి భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో వారి భాషల్లో సమాచారం అందించనుంది.ఒప్పందం తర్వాత గూగుల్ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. గతంలో ఎదురైన ఘటనలు దృష్టిలో ఉంచుకుని మార్పులు చేర్పులు చేయనున్నారు. ఆ తర్వాత ఏఐని వినియోగించనున్నారు. కొన్ని దేవాలయాలు ఏఐని వినియోగిస్తున్నాయి. కేవలం భక్తులకు సమాచారం అందించడానికే పరిమితమైంది. తిరుమలలో ఏఐ సేవలు ఉచితంగా అందించడానికి గూగుల్ ముందుకొచ్చింది.గూగుల్ మ్యాప్‌ల ద్వారా ఎప్పటికప్పుడు రద్దీ గురించి భక్తులు తెలుసుకోవడం వీలవుతుంది. ముఖ్యంగా భక్తులు ఎక్కువగా గదుల కోసం సీఆర్వో కార్యాలయం వస్తుంటారు. ఆ తర్వాత అన్న ప్రసాద కేంద్రం, కల్యాణ కట్ట వద్ద రద్దీ, ఆరోగ్య కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో ఇకపై ఎవర్నీ అడగాల్సిన అవసరం ఉండదు. నేరుగా ఫోన్ ద్వారానే సమాచారం తెలుసుకోవచ్చు. వారి ఫోన్‌లకే ఆయా నోటిఫికేషన్లు వస్తాయి.తిరుమలలో గూగుల్ ఏఐ ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయనుంది. తద్వారా అనుమానితులు, నిందితులు ఎవరైనా సంచరిస్తున్నారా? అన్నది నేరుగా విజిలెన్స్ సిబ్బందికి తెలియనుంది. దీంతో వారిపై నిఘా ఉంచేందుకు వీలవుతుంది. నిందితుల ఫొటోలు నిక్షిప్తంగా ఉంటాయి కూడా. ఏఐ ద్వారా దళారులకు అడ్డుకట్ట వేయవచ్చు. ఫలితంగా మోసపోయే భక్తుల సంఖ్య తగ్గడం ఖాయమన్నది టీటీడీ ఆలోచన.గూగుల్ ఏఐ ప్రాజెక్టు సక్సెస్ అయితే ఒక్కో భక్తుడికి శాశ్వత ఐడీ రానుంది. రాబోయే రోజుల్లో భక్తులు ఆ ఐడీ ద్వారానే దర్శనం, సేవలు, గదుల బుకింగ్ చేసుకోవచ్చు. ఆ భక్తుడు తిరుమల వచ్చినప్పుడు తన ఫోన్ ద్వారా సంబంధిత సేవలు తెలుస్తాయి.ఎవరెన్నిసార్లు దర్శనానికి వచ్చారు? ఎన్ని గదులు తీసుకున్నారనేది సమాచారం టీటీడీ వద్ద ఉండనుంది. కేవలం సమాచారానికి షేర్ చేయడానికి మాత్రమే కాకుండా రెండో వైపు తిరుమలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వారి అభిప్రాయాలు, సూచనలు, సలహాలు అందించే అవకాశం ఉండనున్నట్లు తెలుస్తోంది.

## రాప్తేడులో రంజుగా రాజకీయం

**అనంతపురం :** రాప్తాడు.. రాయలసీమలో అత్యంత సున్నితమైన నియోజకవర్గం. ఇక్కడ రాజకీయం ఎప్పుడూ హాట్ హాట్‌గా ఉంటుంది. పరిటాల ఫ్యామిలీ వర్సెస్ తోపుదుర్తి కుటుంబం ఇందుకు కారణం. తాజాగా రాప్తాడులో పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు అలర్ట్ అవ్వడంతో ఘర్షణలు జరగలేదు.రాప్తాడు రాజకీయం మళ్లీ వేడెక్కింది. టీడీపీ వర్సెస్ వైసీపీ ఫైట్ ఉద్రిక్తతకు దారితీసింది. వివిధ స్థానాలకు గురువారం జరిగిన మండలాధ్యక్షుల ఉప ఎన్నికలు ఉద్రిక్తతకు కారణమయ్యాయి. రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది. ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఘర్షణకు దారితీశాయి. రాప్తాడులో అసలు ఏం జరిగిందో ఇప్పుడు చూద్దాం.ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ స్థానాలకు గురువారం మండలాధ్యక్షుల ఉప ఎన్నికలు జరిగాయి. రామగిరి, గాండ్లపెంట ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది..రామగిరి ఎంపీపీ ఎన్నిక వాయిదాపడడంతో మండలానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు సుజాత, సాయిలీల, ఆదిలక్ష్మి, భారతి, వెంకటలక్ష్మి, చిన్నకొండయ్యలను బైండోవర్ చేయడం కోసం పోలీసులు పెనుకొండ తహసీల్దార్ వద్దకు తీసుకొచ్చారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, జడ్పీ ఛైర్ పర్సన్ గిరిజ అక్కడికి వచ్చారు.



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## పనులేమో పిన్నెల్లి ఇంట్లో....
## జీతాలేమో మున్సిపాలటీ ఇవ్వాలా

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 29)

మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంట్లో పనిచేస్తూ... మాచర్ల మున్సిపాలటీ నుంచి జీతాలు ఇవ్వాలంటే ఎలా కుదురుతోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలో సుడిగాలి పర్యటన చేసిన (తరువాయి 5లో...)

# బంగారు బాల్యం... భేష్

**జిల్లాలో అమలవుతున్న ప్రత్యేక కార్యక్రమానికి ప్రతిష్ఠాత్మక స్కోచ్ అవార్డు ప్రధానం**
**నిర్వాహకుల చేతుల మీదగా అందుకున్న జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, మార్చి 29)

గ్రామాల్లోనూ... మండలాల్లోనూ... డివిజన్లలోనూ... జిల్లా కేంద్రంలోనూ... మొత్తంగా... జిల్లావ్యాప్తంగా... గత 7 నెలలుగా వినిపిస్తున్న పేరు "బంగారు బాల్యం" !.. ప్రకాశం జిల్లాలో అమలవుతున్న ఈ కార్యక్రమం డిసెంబరులో సిఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులోనూ ప్రతిధ్వనించింది. ముఖ్యమంత్రి సైతం మెచ్చుకున్నారు. ఇప్పుడు ఏకంగా స్కోచ్ అవార్డును సైతం కైవసం చేసుకుంది. శనివారం ఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్కోచ్ నిర్వాహకుల చేతుల మీదగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఈ అవార్డును అందుకున్నారు. తద్వారా యావత్ దేశాన్ని ' బంగారు బాల్యం ' ఆకర్షించింది !..

**ప్రతి ఒక్కరికీ చర్చనీయ అంశంగా మారింది!!.**

**కలెక్టర్ మానస పుత్రిక !**

జిల్లా కలెక్టర్‌గా ఏ తమీమ్ అన్సారియా గత ఏడాది జూన్ 27వ తేదీన బాధ్యతలు చేపట్టారు. భౌగోళికంగా, సామాజికంగా భిన్న పరిస్థితులు ఉన్న జిల్లాపై అవగాహన కోసం జూలై నెలలో ఆమె విస్తృతంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ క్రమంలో జిల్లాలో, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతంలో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతుండడాన్ని గమనించారు. ఇలాంటి బాలికలలో పోషకాహార లోపాన్నీ గుర్తించారు. అదే నెల 27వ తేదీన ఒంగోలులోని బాల సదన్, శిశుగృహను కూడా కలెక్టర్ సందర్శించారు. ముద్దులొలికే పాలబుగ్గల చిన్నారులు తల్లిప్రేమకు నోచుకోలేక, తండ్రి ఆదరణ లభించక అనాథలుగా ఉండడాన్ని చూసి చలించిపోయారు. ఒక స్త్రీగా, ఇద్దరు బిడ్డల తల్లిగా ఉన్న ఆమె హృదయం ద్రవించింది !. పసిబిడ్డలను ప్రేమతో ఎత్తుకొని హత్తుకున్నారు. జిల్లా పరిపాలనా అధికారిగా ఉన్న ఆమెకు తన ప్రథమ కర్తవ్యం ఏమిటో బోధపడింది!. బాల్య వివాహాలలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్న ప్రకాశం జిల్లాను ఈ రుగ్మత తోపాటు పోషకాహార లోపం నుంచీ, బాల కార్మిక సమస్యల నుంచీ విడిపించి, ప్రతి బిడ్డ బాల్యం బంగారుమయం చేయాలని తలపోశారు. ఆమె మదిలో మెదిలిన ఈ ఆలోచనకు "బంగారుబాల్యం" అని నామకరణం చేశారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి వెన్నుతట్టి ప్రోత్సహించారు. నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి. వీరిరువురి ప్రత్యక్ష సమక్షంలో ఒంగోలులోని రిమ్స్ ఆడిటోరియంలో ఆగష్టు 29న " బంగారుబాల్యం " కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా..!!

**ఇవీ లక్ష్యాలు..!**

ఇప్పటికే అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలను సమ్మిళితం చేసి, 18 ఏళ్లలోపు పిల్లల సమగ్ర ఎదుగుదలే లక్ష్యంగా ' బంగారు బాల్యం ' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రూపకల్పన చేశారు. జిల్లాలోని పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించి, సాధికారత దిశగా వారిని నడిపించాల్సిన ఆవశ్యకతపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే బాల్య వివాహాలకు కారణమవుతున్న వివిధ అంశాలను అన్వేషించి, సామాజికంగానూ, బాధిత బాలిక కుటుంబ పరంగానూ ఎదురవుతున్న సమస్యలను (వలనరబుల్ కండీషన్స్ ) పరిష్కరించడానికి ప్రతి కేసును సవాలుగా తీసుకోవాలని నిర్ణయించారు. ఇందుకోసం చిన్నారులే కేంద్రంగా (చైల్డ్ సెంట్రిక్) ఉండేలా వివిధ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు వాటిల్లో పిల్లలు కూడా పాల్గొనేలా చేసేలా చర్యలు చేపట్టారు. వయస్సు వారీగా పిల్లల అవసరాలను గుర్తించి ప్రభుత్వపరంగా వాటిని సమగ్రంగా సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఇళ్లల్లో కాకుండా ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా పర్యవేక్షించి నవజాత శిశువులకు అవసరమైన బర్త్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు మంజూరు చేయటం, సకాలంలో టీకాలు వేసి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఉండడం, పిల్లల్లో పోషకాహార లోపాన్ని సరిదిద్దటం, వయస్సును బట్టి అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు చేరుతున్నారో లేదో నిరంతరం పర్యవేక్షించటం, వాటిల్లో టాయిలెట్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం, డ్రాప్ అవుట్ పిల్లలు ఉంటే వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, బాల పంచాయతీలు, కిషోర బాలికల క్లబ్బులు ఏర్పాటు చేసి వాటిల్లో వారి అవసరాలపై వారే చర్చించేలా ఏర్పాటు చేయటం, బాలల హక్కుల ఉల్లంఘన జరగకుండా చేయడమే లక్ష్యంగా బంగారు బాల్యం



కార్యక్రమాన్ని రూపొందించారు.

**ఇలా అమలు.. !**

ఈ లక్ష్యాలను సాధించడానికి గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా ' బంగారు బాల్యం ' కమిటీలను కలెక్టర్ ఏర్పాటు చేశారు. ప్రతి నెలా మొదటి శుక్రవారం గ్రామస్థాయి కమిటీలు, రెండో శుక్రవారం మండల స్థాయి, మూడో శుక్రవారం డివిజన్ స్థాయి, నాలుగో శుక్రవారం జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహిస్తున్నారు. గ్రామ స్థాయి కమిటీలో పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన వి.ఆర్.ఓ, మహిళా సంరక్షణ కార్యదర్శి, సర్పంచ్, వార్డు మెంబర్లు, ఎం.పి.టి.సి, ఆశా, ఏ.ఎన్.ఎం., అంగన్వాడి, బాలలు, మహిళల సంరక్షణ కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సెర్ప్ లో పనిచేస్తున్న వి.ఓ., పాఠశాల హెడ్ మాస్టర్, స్థానిక పిల్లలు, వారి తల్లిదండ్రులు సభ్యులుగా ఉంటారు. ఇదే తరహాలో మండల, డివిజన్ కమిటీలను కూడా కలెక్టర్ నియమించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేశారు.

**తాను నడుస్తూ... యంత్రాంగాన్ని నడిపిస్తూ..!!**

కేవలం కమిటీలు ఏర్పాటు చేయడంతోనే సరిపెట్టకుండా ' బంగారు బాల్యం ' లక్ష్యాలను, వాటిని చేరుకోవటానికి చేపట్టాల్సిన చర్యలను ఆయా కమిటీల్లోని సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్వయంగా కలెక్టరే వివరించారు. ఇందుకోసం ప్రత్యేకంగా డివిజన్ స్థాయి అవగాహన మీటింగ్స్ నిర్వహించారు. తాను చేస్తున్న ఈ యజ్ఞంలో సార్డ్, యునిసెఫ్, చిల్డ్రన్ బిలీవ్, ఐ.జె.ఎం, ఏ.వీ.ఏ, కే.ఎస్.సీ.ఎఫ్, రిలయన్స్ ఫౌండేషన్, ఐ.టీ.సీ, ఎం.వీ.ఎఫ్, గ్రామాలయ, బచ్పన్ బచావో ఆందోళన్ వంటి స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వాములు చేసి వాటి సహకారం తీసుకుంటున్నారు. మరోవైపు, గత ఏడాది జరిగిన బాలల వారోత్సవాలను రోజుకొక ఇతివృత్తముతో జిల్లావ్యాప్తంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. అంతేకాదు... వీటి ముగింపు ఉత్సవాలను 'బంగారు బాల్యం' సాధన దిశగా స్వీయ పర్యవేక్షణలో పండుగ వాతావరణంలో ఒంగోలులో ఆమె జరిపించారు.

**వెట్టిచాకిరీ పై విజిలెన్స్ ..!**

వెట్టిచాకిరీ ఏ రూపంలోనూ ఉండకుండా, అసలు బాలలతో ఇలాంటి పనులను ఎంత మాత్రమూ చేయించకుండా చూడటం కోసం కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. 2014లో ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి ప్రకాశం జిల్లాలోనే కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధ్యక్షతన జిల్లా స్థాయి (తరువాయి 5లో...)

## రామాలయ నిర్వహణకు రూ.20 లక్షలు విరాళం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 29)

ఓ గ్రామంలో నిర్మించిన రామాలయ నిర్వహణకు జన్మ భూమి పై మమ కారంతో ఓ రియల్టర్ రూ.20 లక్షలు విరా ళాన్ని అందించి స్వగ్రామం పై తనకున్న మమ కారాన్ని చాటు కున్నారు. పీసీపల్లి మండలం, బుడ్డారెడ్డిపల్లి గ్రామంలో రెండేళ్ళ క్రితం రూ.1 కోటి ఖర్చుతో రామాలయాన్ని నిర్మించారు. గతంలో కనిగిరి తాలుకాలోనే విద్యారంగంలో ప్రథమ స్థానంలో ఉన్న ఆ గ్రామంలో నేడు వలసలతో జనాభా నామమాత్రంగా ఉన్నారు. కానీ ఆ గ్రామానికి చెందిన పలువురు రామాలయం నిర్మించేందుకు పూనుకున్నారు. నిర్మాణం పూర్తి చేసి నిత్యం పూజలు జరిపిస్తున్నారు. అయితే ఆ గ్రామానికి చెంది ప్రస్తుతం హైదరాబాద్‌లో రియల్టర్‌గా స్థిరపడ్డ తలపరెడ్డి చిన్న కొండారెడ్డి బుడ్డారెడ్డిపల్లి రామాలయ నిర్వహణకు రూ.20 లక్షల విరాళాన్ని ప్రకటించినట్లు ఆలయ ప్రధాన నిర్వహకులు నారపురెడ్డి బ్రహ్మారెడ్డి, కొండ్రెడ్డి నాగేశ్వరరెడ్డిలు తెలిపారు. చిన్న కొండారెడ్డి తల్లితండ్రులు తలపరెడ్డి ఓబుల్‌రెడ్డి, పిచ్చమ్మల జ్ఞాపకార్థం రూ.20 లక్షలు దేవస్థానం అకౌంట్‌లో జమ చేయనున్నట్లు వారు తెలిపారు. ఆ నగదు ద్వారా వచ్చే వడ్డీతో ఆలయ నిర్వహణకు ఖర్చు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్వగ్రామం పై మమకారంతో చిన్న కొండారెడ్డి భూరి విరాళం ఇవ్వడం ఆనందదాయకంగా ఉందని గ్రామానికి చెందిన పులి ప్రతాప్‌రెడ్డి, నారపరెడ్డి చిన్న మాలకొండయ్యలు ఆనందం వ్యక్తం చేశారు. శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని బుడ్డారెడ్డిపల్లి రామాలయానికి రంగులు వేస్తున్నారు. గ్రామంలో జనాభా తక్కువగా ఉన్న ఆలయాన్ని భారీ నిధులతో నిర్మించడం ఆనందంగా ఉందని గ్రామస్థులు వెంకటరెడ్డి షణ్ముఖ వెలుగు ప్రతిథికి తెలిపారు. రియల్టర్ చిన్న కొండారెడ్డిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన గ్రామాల సంపన్నులు కూడా వారి వారి గ్రామాల అభివృద్ధికి దోహదపడగలరని ఆశిద్దాం.

## బడుగు, బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధికి టిడిపి ఆవిర్భవించింది

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి
డోల బాల వీరాంజనేయ స్వామి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 29)

స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు అధ్యక్షతన టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు, మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి స్వామి చేతుల మీదగా తెలుగుదేశం జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. మంత్రి స్వామి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసమే (తరువాయి 5లో...)



## గ్రీన్ ఎనర్జీ కారిడార్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయం అవసరం

**ఇంటర్ స్టేట్ ట్రాన్స్ మిషన్ ఛార్జీలను తగ్గించాలి**
**పునరుత్పాదక ఇంధన యూనిట్లకు త్వరితగతిన అనుమతులివ్వాలి**
**ఆంధ్రప్రదేశ్ కు ఐదు లక్షల పీఎం కుసుమ్ పంపు సెట్లు కేటాయించాలి**
**విద్యుత్ శాఖ మంత్రుల సమావేశంలో కేంద్రాన్ని కోరిన మంత్రి గొట్టిపాటి**



(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 29)

రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే గ్రీన్ ఎనర్జీ కారిడార్ కు కేంద్రం సహాయం చేయాలని కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ కు మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజ్ఞప్తి చేశారు. ఇంధన శాఖ కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ అధ్యక్షతన వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంధన శాఖ మంత్రులు లక్నోలో శనివారం సమావేశం అయ్యారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో డిస్కంలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి., డిస్కంలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం తీసుకుంటున్న చర్యల్ని కేంద్ర సహాయ మంత్రికి వివరించారు. గడిచిన ఐదేళ్లలో ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ రంగం సర్వనాశనం అయ్యిందని గొట్టిపాటి కేంద్రానికి వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ.50,000 కోట్ల అప్పుల భారం డిస్కంలపై పడినట్లు తెలిపారు. జగన్ ప్రభుత్వంలో డిస్కంలకు రావాల్సిన సబ్సిడీలను కూడా సకాలంలో చెల్లించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 11,352 కోట్లు డిస్కంలకు చెల్లించి వాటికి పునర్జీవం పోసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ ఏడాది ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కూడా రూ.13,000 కోట్లకు పైగా విద్యుత్ రంగానికి కేటాయించామని తెలిపారు. డిస్కంలను అప్పుల ఊబిలో నుంచి బయట (తరువాయి 5లో...)

## సూర్యగ్రహణం ఆకాశ వీక్షకుల మత్తు వీడని కనువిందు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)

సూర్యగ్రహణం శనివారం దేశవ్యాప్తంగా ఆకాశ వీక్షకులకు మాయమాటిలా కనువిందు చేసింది. ప్రజలు గ్రహణాన్ని వీక్షించేందుకు విశేషంగా ఆసక్తి చూపారు. ఉదయం నుంచే ఎన్నో ప్రాంతాల్లో ప్రజలు టెలిస్కోప్లు, ప్రత్యేక కళ్లజోళ్ళు సహాయంతో గ్రహణ దృశ్యాలను ఆస్వాదించారు. హైదరాబాద్ లోని బిర్లా, విశాఖపట్నంలోని కైలాసగిరి, బెంగళూరులోని జవహర్లాల్ నెహ్రూ ప్లానటోరియం లాంటి ప్రదేశాల్లో గ్రహణ వీక్షణానికి విపరీతమైన క్రేజ్ కనిపించింది. శాస్త్రవేత్తలు ప్రజలకు గ్రహణ విశేషాలను వివరించి, సురక్షిత వీక్షణ విధానాల గురించి అవగాహన కల్పించారు. ఇంకా, కొన్ని ప్రాంతాల్లో పూజా కార్యక్రమాలు, జలదానం వంటి సాంప్రదాయ పద్ధతులు పాటించగా, కొందరు ధార్మికంగా ఉపవాస దీక్షలు నిర్వహించారు. గ్రహణ సమయానికల్లా ఆకాశంలో సూర్యుడు అద్భుతమైన వలయాకార రూపంలో మెరిసిన దృశ్యాలు ప్రజలను ఆశ్చర్యపరిచాయి. వాతావరణ శాఖ ప్రకారం, ఈ గ్రహణం భారతదేశంలోని ఉత్తర మరియు పశ్చిమ ప్రాంతాల్లో మరింత స్పష్టంగా కనిపించింది. కాగా, శాస్త్రవేత్తలు దీని ప్రభావాలు, తదనంతర మార్పులపై పరిశోధనలు నిర్వహిస్తున్నారు.



5

# బడుగు, బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధికి టిడిపి ఆవిర్భవించింది





టిడిపి ఆవిర్భవించిందని, పార్టీ స్థాపనతో అన్న ఎన్టీఆర్ సమాజంలో విప్లవతకు మార్పులకు నాంది పలికారని, 43 ఏళ్లు నుంచి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని పార్టీ నిలబడిందంటే అది కార్యకర్తల త్యాగఫలమైనని, తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలలో అధికారం చేపట్టి ఎవరు చెరపలేని రికార్డుల సృష్టించిందని, ఎన్టీఆర్ పాలనలో రెండు రూపాయలు కిలో బియ్యం, జనత వస్త్రాలు, పేదలకు పక్కా ఇల్లు, మహిళలకు ఆస్తి హక్కు, కరనాలు, మునుసూబు, పటేల్, పట్వారి వ్యవస్థను రద్దు చేయడం వంటి సంక్షేమ పథకాలు, విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లు తొలిసారిగా ప్రారంభించింది టిడిపి అని. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా చంద్రబాబు, లోకేష్ అండగా నిలుస్తున్నారని, తెలుగు వాడు ఎక్కడ ఉన్న నెంబర్ వన్ గా ఉండాలన్నదే చంద్రబాబు టిడిపి సిద్ధాంతం అని, దళితుల్ని రాష్ట్రపతి, లోక్సభ స్పీకర్ చేసిన ఘనత టిడిపిదే అని ఆయన అన్నారు. మండలంలో ప్రతి పల్లెటూరులో 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు జండా ఆవిష్కరించి కేకులు కట్ చేసి ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండల నాయకులు కర్ణ కోటిరెడ్డి,పిల్లి వెంకటనారాయణ రెడ్డి, కోటేశ్వరమ్మ, మండవ మురళీమోహన్, మన్యం రమణయ్య, తిరుపాలు, అగ్రహారం సర్పంచ్ చిన్న మస్తాన్, సన్నమూరి నరసింహ, పల్లపోతు వెంకట్రావు, నేలపాటి బ్రహ్మయ్య చౌదరి, ఉన్నం శ్రీను, పల్లపోతు కోటేశ్వరరావు, పల్లపోతు రమేష్ బాబు గ్రామాల్లోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పనులేమో పిన్నెల్లి ఇంట్లో....

**జీతాలేమో మున్సిపాలటీ ఇవ్వాలా** ఆయన మున్సిపల్ వాటర్ సప్లై పంపు హౌస్‌ను సందర్శించారు. ఇదిలా ఉంటే. ఈ మధ్యకాలంలో మున్సిపాలిటీ నందు అవుట్ సోర్సింగ్ కింద పారిశుద్ధ్య కార్మికులుగా ఉన్న నలుగురిని అధికారులు విధులు నుంచి తొలగించారు. ఈనేపథ్యంలో తొలగించబడిన కార్మికులు, యూనియన్ నాయకులతో కలిసి, మున్సిపాలిటీకి వచ్చిన ఎమ్మెల్యే జూలకంటికి వనితి పత్రం అందజేశారు. విధుల్లోకి తిరిగి తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన జూలకంటి. మీరు మాజీ ఎమ్మెల్యే ఇంట్లో పనిచేస్తూ మున్సిపాలిటీలో జీతాలు కావాలంటే ఎలా జరుగుతోందని ప్రశ్నించారు. ఏ చట్టంలో అలా రాయబడి ఉంది అని నిలదీశారు. ప్రభుత్వ ఖజానాకు గండి పడే పనులు నేను చేయలేను అని ఖరాకండిగా తేల్చి చెప్పారు. ఈ క్రమంలో యూనియన్‌లో ఉన్న సభ్యుడు ఎమ్మెల్యేకు నచ్చ చెప్పడానికి ప్రయత్నించగా దానిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఇలాంటి కార్మికులను కాపాడేందుకేనా మీ యూనియన్లు పని చేస్తున్నాయా అని ఆయన ప్రశ్నించారు. ఇదిలా ఉంటే ఎమ్మెల్యేకి, యూనియన్ సభ్యులకు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి ఇంట్లో పనిచేసి తొలగించబడ్డ కార్మికుల మధ్య జరిగిన సంభాషణ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది.

## గ్రీన్ ఎనర్జీ కారిడార్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహాయం అవసరం

పడేసేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు. రాయలసీమ జిల్లాల్లో ఏర్పాటవుతున్న పునరుత్పాదక ఇంధన యూనిట్లలో ఉత్పత్తి అయిన విద్యుత్ ను ఉత్తరాంధ్ర వరకు వాడుకునేలా సరఫరా చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే గ్రీన్ ఎనర్జీ కారిడార్ కు, బ్యాటరీ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్ట్ లకూ ఆర్థిక సహాయం చేయాలని కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ ను ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి కోరారు. అదే విధంగా ఇంటర్ స్టేట్ ట్రాన్స్ మిషన్ ఛార్జీలను తగ్గించాలన్నారు. ఛార్జీల తగ్గింపుతో ట్రాన్స్ కో బలోపేతం అవుతుందని తద్వారా రాష్ట్ర ఇంధన రంగానికి పునర్వైభవం వస్తుందని గొట్టిపాటి తెలిపారు. అదే విధంగా ఇంధన సర్దుబాటు ఛార్జీల అమలు నిర్ణీత సమయంలో అమలయ్యే విధానాలతో పాటు పలు అంశాలకు సంబంధించి ఏపీ ఈఆర్సీ చట్టాన్ని ప్రజలకు ఇబ్బందులు లేకుండా సంస్కరించే చర్యలు చేపట్టాలని కేంద్ర సహాయ మంత్రిని కోరారు. దీనితో పాటు పునరుత్పాదక విద్యుత్ రంగానికి గేట్ వేగా నిలవాలనుకుంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో... సోలార్, సీబీజీ వంటి పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్లకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలన్నారు. అన్నదాతకు ఇబ్బందులు తొలగించేందుకు పీఎం కుసుమ్ పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కు ఐదు లక్షల వ్యవసాయ పంపుసెట్లు కేటాయించాలని కేంద్ర సహాయం మంత్రి శ్రీపాద యశోనాయక్ కు మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు రాష్ట్ర విద్యుత్ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపైనా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ వినతులుపై కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశోనాయక్ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. వివిధ రాష్ట్రాల ఇంధన మంత్రులు తమ అభిప్రాయాలను ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ఇంధన శాఖ మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

## సూర్యగ్రహణం
## ఆకాశ వీక్షకుల మత్తు వీడని కనువిందు

సంవత్సరాల తర్వాత వచ్చిన ఈ అరుదైన ఖగోళ దృశ్యాన్ని వీక్షించిన ప్రజలు, మరోసారి ఇలాంటి అద్భుతాన్ని చూడాలని ఆకాంక్షిస్తున్నారు. (సూర్యగ్రహణం సందర్భంగా ఒంగోలులో ఆకాశంలో కనిపించిన దృశ్యాలను షణ్ముఖ వెలుగు స్టాఫ్ ఫొటోగ్రాఫర్ ఉబ్బా అశోక్ తన





## బంగారు బాల్యం... భేష్

బాండెడ్ లేబర్ విజిలెన్స్ కమిటీ సమావేశం గత నవంబరులో జరిగింది.! ఇందుకు చర్యలు తీసుకోవటం ద్వారా బాలల హక్కుల పరిరక్షణకు తన ప్రాధాన్యం ఏమిటో ఆమె తేటతెల్లం చేశారు.!! అంత మాత్రమే కాదు బంగారు బాల్యం కార్యక్రమం క్రింద వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన చర్యలపై నిరంతర పర్యవేక్షణ కోసం కలెక్టరేట్‌లో ఒక రిసోర్స్ సెంటరును కూడా తాజాగా ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి సమాచారం ఇక్కడ లభిస్తుంది. ఈ కేంద్రానికి ఇద్దరు నోడల్ ఆఫీసర్లను కూడా కలెక్టర్ నియమించారు. నీతి ఆయోగ్ తోనూ ఈ రిసోర్స్ సెంటరును అనుసంధానం చేశారు.

**ఇంతకీ... ఏమిటీ ఈ స్కోచ్ అవార్డు.. !?**

స్కోచ్ అనేది ఒక ప్రైవేట్ స్వతంత్ర సంస్థ. ఈ స్వతంత్ర సంస్థ అందించే పురస్కారాలను ఉన్నత పౌర గౌరవంగా అభిప్రాయపడతారు. సమాజాభివృద్ధికి ఉపయోగపడేలా నాయకత్వం, పరిపాలన, సేవలు తదితర అంశాలలో వ్యక్తులు, ప్రాజెక్టులు, సంస్థల సామర్థ్యానికి, అవి అమలు చేస్తున్న వినూత్న విధానాలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రకటిస్తుంది. అవార్డుకు ఎంపిక చేయటానికి స్కోచ్‌లో ప్రత్యేక జ్యూరీ కూడా ఉంటుంది.

**అవార్డు ఎలా దక్కిందంటే..!**

పరిపాలనాపరంగా జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న బంగారు బాల్యం కార్యక్రమం గురించి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఈ సంస్థకు ప్రతిపాదనలు పంపించారు. ఈ కార్యక్రమ నేపథ్యం, లక్ష్యాలు, అమలు చేస్తున్న తీరు, క్రమంగా సాధిస్తున్న పురోగతిని స్కోచ్ సంస్థ ప్రతినిధులకు వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ వివరించారు. కలెక్టర్ ప్రజెంటేషనుతో పాటు పబ్లిక్ ఒపీనియన్, నిపుణుల ఓటింగును కూడా ఈ సంస్థ పరిగణనలోకి తీసుకుని అవార్డుకు ఎంపిక చేసింది. జిల్లాకు ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు వచ్చేలా ' బంగారు బాల్యం ' కార్యక్రమాన్ని అమలు చేస్తున్న కలెక్టరును రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## గొల్లపూడి బాబురావు ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాలతో, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పిలుపు మేరకు ఒంగోలు నగరంలోని 21వ డివిజన్ లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం డివిజన్ అధ్యక్షులు గొల్లపూడి బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఒంగోలు నగర టీడీపీ అధ్యక్షులు కోటారి నాగేశ్వరావు పాల్గొని టీడీపీ జెండా ఆవిష్కరించారు. మరో ముఖ్య అతిథిగా క్లస్టర్ ఇంచార్జి జూటూరి కృష్ణరావు, డివిజెన్ అబ్జర్వర్ కోటపాటి కాశీరావు టీడీపీ సభ్యుత్వ కార్డులు ఆవిష్కరించి కార్యకర్తలకు అందించారు. ఈ కార్యక్రమంలో డివిజెన్ ముఖ్య నాయకులు యలవర్తి సెంకరరావు, ఎన్టీఆర్ అభిమాని రిటైర్డ్ సీఐ చుండూరి శంకరరావు, పొన్నర్సు శ్రీహరి, టీడీపీ సీనియర్ నాయకులు బొర్రా లక్ష్మి చంద్ర శేఖర గుంజిఏడుకొండలు, నగరకార్యదర్శి పొన్నర్స మురళికృష్ణ, సీనియర్ నాయకులు దగ్గుమాటి రమేష్ , గుంజి రవి , దేవరకొండ అనుపమ కుమార్, బూత్ ఇంచార్జులు. 177 వ ఇంచార్జీ గుంజి నరసింహం, 176 వ ఇంచార్జి పఠాన్ నాయబ్ రసూల్,175 వ ఇంచార్జి గుంజి ఆంజనేయులు, 179 వ ఇంచార్జి మాధవరపు సునీల్ కుమార్, 185 వ ఇంచార్జి జూటూరి శివ సాయి, బత్తుల శ్రీనాథ్, సెక్షన్ ఇంచార్జులు గండికోట నారాయణ, మాధవరపు, వెంకటసాయి, బందారు రమణయ్య,గుమ్మడిదల నాగరాజు పందిల్ల హనుమంతరావు సుబ్రహ్మణ్య లక్ష్మన్ సీనియర్ మహిళా నాయకులు బంకాఅంజమ్మ, దగ్గుమాటి రూన్నీ రాణి, అన్నా క్యాంటీన్ ఇంచార్జులు ఇస్మాయిల్, అస్మా, 21వ డివిజన్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు అభయహస్తం



### ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 29)

బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం వ్యాప్తంగా అర్హులైన 13 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు. బాపట్ల మండలం కొండబట్లవారిపాలెం గ్రామానికి చెందిన కొందూరి శ్రీరంగ చార్యులు రూ.95,387, బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామానికి చెందిన మెట్ల చిన్నమ్మయ్య రూ.89,448, బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన అత్తేటి శోభారాణి రూ.87,226, బాపట్ల మండలం బేతపూడి గ్రామానికి చెందిన ఆసోది బుజ్జిరెడ్డి రూ.87,985, బాపట్ల మండలం బేతపూడి గ్రామానికి చెందిన యన్.చిన్న వెంకటేశ్వర్లు రెడ్డి రూ.76,112, బాపట్ల మండలం చుండూరు పల్లి గ్రామానికి చెందిన జాస్తి శ్రీనివాసరావు రూ.61,245, బాపట్ల మండలం మర్రిపూడి గ్రామానికి చెందిన తుమ్మ వెంకట గోపాల రెడ్డి రూ.60,000, బాపట్ల మండలం నందరాజ్ తోట గ్రామానికి చెందిన కందుల అనసూరూ.40,000, బాపట్ల మండలం బేతపూడి గ్రామానికి చెందిన కుంచాల మంగమ్మ రూ.40,000, బాపట్ల మండలం అప్పికట్ల గ్రామానికి చెందిన కుంచాల లక్ష్మీ రూ.37,378, బాపట్ల మండలం కంగారుపాలెం గ్రామానికి చెందిన పులిపాటి ఇస్తేరమ్మ రూ.35,166, బాపట్ల మండలం అప్పికట్ల గ్రామానికి చెందిన కుంచాల బుల్లెమ్మ రూ.31,084, బాపట్ల మండలం చుండూరు పల్లి గ్రామానికి చెందిన దుర్గా రాజ్యలక్ష్మి రూ.9,000 అందించారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందించకుండా, పేదల ప్రాణాలతో చెలగాటం ఆడింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓవైపు ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తూనే, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్యఖర్చులు భారం కాకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందజేస్తూ వారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తోంది. ఇది పేదల ప్రభుత్వం..వారి ఆరోగ్యాలకు భరోసానిచ్చే మనసున్న ప్రభుత్వం అని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సామి రెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)

ఒంగోలులోని 35 డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక మంగమూరు రోడ్‌లోని ఆంధ్ర బ్యాంకు దగ్గర, టీఎన్‌టీయూసీ 35వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం, కేక్ కటింగ్, అన్ననందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యకర్తలకు సభ్యత్వం కార్డు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ అధ్యక్షుడు ఎస్ఏటి రాజేష్, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కుసుమ కుమారి. పార్లమెంటు తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు గోరంట్ల అనురాధ, 8 క్లస్టర్ ఇంచార్జి గార్లపాటి శ్రీనివాసరావు, 153బూతు ఇన్‌చార్జి మలిపేద్ది నాగేశ్వరావు, 94 భూతి ఇంచార్జి పోతినేని వెంకటేశ్వర్లు, 93బూతు ఇంచార్జ్ గుండెబోమ్మ వెంటరావు, టీఎన్‌టీయూసీ కార్యదర్శి నాగేశ్వరరావు నాయక్, 35వ డివిజన్ తెలుగుదేశం నాయకులు, కార్యాకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## 23వ డివిజన్‌లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)

టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు 23వ డివిజన్ పాత కూరగాయల మార్కెట్ వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా పద్మాలయా బేకరి ఎదురు గల టిడిపి జెండా దిమ్మె వద్ద టీడీపీ సీనియర్ నాయకులు చేత తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసిన అనంతరం టపాసులు కాల్చి, డివిజన్ సీనియర్ నాయకులు చేత కేక్ కటింగ్ కార్యక్రమం చేశారు.



ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం , క్లస్టర్ ఇంచార్జి జూటూరి కృష్ణ, ఒంగోలు పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి గోపు వీరాంజనేయులు , 106 బూత్ ఇంచార్జి షేక్ అక్బర్ బాషా , 107 బూత్ ఇంచార్జి పబ్బిశెట్టి రాము, టిడిపి సీనియర్ నాయకులు షేక్ కాలేశా వలి, షేక్ అష్రఫ్ అబ్దుల్లా , కుంచాల హనుమంతరావు , సిద్దు , డివిజన్ ఐటిడిపి అధ్యక్షులు పబ్బిశెట్టి సుధీర్ ,ఫరూక్ అబ్దుల్లా , మాడిశెట్టి వీరా స్వామి , అంకిశెట్టి మహేష, టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంటను కలిసిన టీడీపీ నాయకులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)

ఇటీవల కాలంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి బైపాస్ సర్జరీ చేయించుకొని శనివారం ఒంగోలు స్వగృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డిని పొదిలి మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఆరోగ్యం బాగుండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, ఉప్పలపాటి సొసైటీ చైర్మన్ ఉలవ గోపి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా పాల్గొన్నారు.



## రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం



(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, మార్చి 29)
తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం మైలాంగ, దళితవాడలో ప్రజల సౌకర్యార్థం నివాస ప్రాంతాల్లో నేడు ప్రభుత్వం ప్రతిష్టమైన పక్కా రోడ్లు ఏర్పాటుకు భారీగా నిధులు విడుదల చేస్తుంది. మైయిలంగం దళితవాడలో ఎన్నో ఏళ్లుగా కాలిబాటకే పరిమితమైన స్థానంలో జిల్లా పరిషత్ గ్రాంట్ కింద రూ.10 లక్షల నిధులు విడుదల చేసినట్లు జెడ్పిటిసి తిరునామల్లి రమేష్ తెలిపారు. గ్రామంలో కాలిబాట ఉన్న స్థలాన్ని వాహనాలు వెళ్లే విధంగా విస్తరించి 260 మీటర్లు మేర పది లక్షల రూపాయలు నిధులతో శాశ్వత ప్రతిపాదికను సీసీ రోడ్లను తిరునామల్లి శ్రీనివాసులు నిర్మించడం జరిగింది. సొంత గ్రామం కావడంతో రోడ్డు నిర్మాణం కర్త నాణ్యతతో ప్రభుత్వ అధికారుల అంచనాల ప్రకారమే రోడ్ల నిర్మాణం చేపట్టడంతో ఆ గ్రామ ప్రజలు నిధులు మంజూరు చేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో అస్తవ్యవస్థమైన రోడ్లను ప్రజలకు సౌకర్యవంతంగా నిర్మాణాలు చేపట్టడం ఈ రోడ్డు నిర్మాణం కూడా నిదర్శనంగా ఉందన్నారు.

## శ్రీరత్న సాయిని దర్శించుకున్న ఆదాల





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కే రాజుపాలెం గ్రామంలోని శ్రీరత్నసాయి సురక్షిత మందిరమును నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైసీపీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి శనివారం కందుకూరు మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డిని కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ ఆదాల, మాజీ ఎమ్మెల్యే మానుగుంట, విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి తదితరులు శ్రీ రత్నసాయిస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, మల్లు సుధాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## కాదులూరులో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

### పార్టీ జెండాను ఎగరవేసిన టీడీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వేలూరు చంద్రయ్య

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, మార్చి 29)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం మహానుభావుడు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి నేటితో 43 సంవత్సరాలు. రాష్ట్రంలో నందమూరి తారక రామారావు ఆశయాలను , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిద్ధాంతాలను, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలనే ఉద్దేశంతో శనివారం కాదులూరు గ్రామంలో మాజీ సర్పంచ్ వేలూరు చంద్రయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేశారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మళ్లీ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో మళ్లీ రావాలని తెలిపారు. పై కార్యక్రమంలో ఆయకట్ట చైర్మన్ వేలూరు మస్తానమ్మ, మాజీ ఆయకట్టు చైర్మన్ బాబు రెడ్డి, యస్ సి సెల్ మండల అధ్యక్షులు చెంచురామయ్య, మాజీ సర్పంచ్ వల్లాం విజయమ్మ, కాదలూరు యూత్ అధ్యక్షులు మధు, తెలుగుదేశం పార్టీ నాయకులు ధార రవి, శివ,చంద్రహాసు, రోహిత్, రాజశేఖర్, బాలు, యాకోబు, హరి, శరత్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాగుంటకు పరామర్శ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)
అనారోగ్యానికి గురై ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకుని తొలిసారిగా ఒంగోలు వచ్చిన ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డిని శనివారం ఆయన నివాసంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీర బ్రహ్మం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపీ మాగుంట పూర్తిగా ఆయురారోగ్యాలతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని టిడిపి పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం ఆకాంక్షించారు.

# కార్యకర్తలే టీడీపీకి బలం

### కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు

### ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)
తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి వెల్లడించారు. టిడిపి 43వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో మాగుంట పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేశారు. ఎన్ టి ఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాగుంట మీడియాతో మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడని. ఆయన నేతృత్వంలో పార్టీ దినదినాభివృద్ధి చెందుతుం దన్నారు. వందేళ్లపాటు టిడిపి వర్ధిల్లుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలో నాయకులు కార్యకర్తలు పటిష్టంగా ఉన్నారని తెలిపారు. సీనియర్ కార్యకర్తలకు చంద్రబాబు నాయుడు నామినేటెడ్ పోస్టులు ఇస్తున్న విషయాన్ని మాగుంట ప్రస్తావించారు. విజన్ - 2047 లో భాగంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు తీదుకువెళుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు కొటారి నాగేశ్వరరావు, నాయకులు బండారు మదన్, కామేపల్లి శ్రీనివాసరావు, మంత్రి శ్రీనివాసరావు, వైవి సుబ్బారావు, ఘనశ్యామ్, తాతా ప్రసాద్, ఎద్దు శశికాంత్ భూషణ్, సింగరాజు రాంబాబు, మహిళా నాయకురాలు ఆర్ల వెంకటరత్నం,రావుల పద్మజ, కుసుమకుమారి, ఉప్పలపాటి నాగేంద్రం, బీరం అరుణ రెడ్డి, నాళం నరసమ్మ, పార్టీ డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## "పల్లె నిద్ర" నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు







(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 29)
ప్రజల చెంతకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, హెల్మెట్, సీట్‌బెల్ట్‌ను ధరించడం వలన కలిగే రక్షణ తదితర పలు విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకు వచ్చే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ తుషార్ డూడి "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే "పల్లె నిద్ర" కార్యక్రమంలో ఎస్.ఐ ఆపై స్థాయి అధికారులు పాల్గొంటారు. ఈ కార్యక్రమం జిల్లాలో ప్రతి శుక్రవారం రాత్రి నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఎస్పీ ఆదేశాలతో మార్చి 28న శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.బాపట్ల మండలంలోని టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న దేవుడు మాన్యం లో బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు, సిఐ రాంబాబు, బాపట్ల రూరల్ స్టేషన్ పరిధిలో బర్తిపూడి గ్రామంలో రూరల్ సిఐ శ్రీనివాసరావు వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వృక్షనగర్ లో ఎస్.ఐ భాగ్యరాజ్‌లు పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లాలోని ఇతర పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సంబంధిత పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పరిస్థితులు, అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. నూతన చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, శక్తీ యాప్ మహిళలకు ఏవిధంగా అండగా ఉంటుంది తదితర విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ అధికారులు నిర్వహిస్తున్న "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల పరిధిలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకునేందుకు గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని, చెడు నడత కలిగిన వ్యక్తులు, కొత్త వ్యక్తుల యొక్క కదలికలను గురించిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓకు (లేదా) టోల్ ఫ్రీ నెంబర్‌లు 100, 112 లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## బడుగు, బలహీన వర్గాలకు అండ తెలుగుదేశం పార్టీ

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 29)



తెలుగు జాతి ఆత్మగౌరవ నినాదంతో బడుగు బలహీనవర్గాలకు అండగా నిలిచేందుకు మహానాయకుడు అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం పొదిలి పెద్ద బస్టాండ్ సెంటర్‌లో టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు తెలుగుదేశం పార్టీ స్థాపనతో తెలుగు ప్రజలకు గౌరవం పెరిగింది. ఈ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి. కష్టకాలంలోనూ పార్టీని నిలబెట్టిన కార్యకర్తల పట్టుదల అభినందనీయం. మనమందరం కలిసి పార్టీకి మరింత బలం చేకూర్చాలన్నారు.





తెలుగుదేశం పార్టీ 43 ఏళ్లుగా ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని, ఇది కార్యకర్తల త్యాగం, నిబద్ధత, పట్టుదల వల్ల సాధ్యమైందని పేర్కొన్నారు. "పీకపై కత్తి పెట్టినా 'జై తెలుగుదేశం' అనే నినాదమే వినిపించే కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ మన తెలుగుదేశం. అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ పుట్టుక ముందు ఒక విధంగా, ఆ తరువాత మరొక విధంగా మారిపోయిందని, తెలుగుదేశం పార్టీ వల్లే తెలుగు రాష్ట్రాల్లో అనేక సంస్కరణలు, అభివృద్ధి సాధ్యమయ్యాయన్నారు. కోటికి పైగా సభ్యత్వాలతో తెలుగుదేశం పార్టీ ప్రజల్లో తిరుగులేని ఆదరణ పొందిందన్నారు. మన తెదేపా జెండా రెపరెపలాడేలా చేస్తున్న నాయకులు, కార్యకర్తల త్యాగాలకు ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అద్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ ఎంపిటిసి సభ్యులు సయ్యద్ ఇమాంసా, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, నాయకులు తానికొండ వెంకట్రావు, జ్యోతి మల్లిఖార్జున, గాలిముట్టి నరసింహారావు, వరికూటి వెంకటేశ్వర్లు, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు దివ్వెల మురళి, ముని శ్రీనివాసులు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి పన్ను వేయాల్సిందే మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 29)
కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో ఇంతవరకు పన్నులు లేని నివాసాలను గుర్తించి, వాటికి పన్నులు వేసే విధంగా సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ సూచించారు. మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసెఫ్‌తో కలిసి మున్సిపల్ కార్యాలయంలో శనివారం 12 సచివాలయాల అడ్మిన్లతో మున్సిపల్ చైర్మన్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి ఇంతవరకు పన్నులు లేని నివాసాలను గుర్తించాలన్నారు. ఆ గృహ యజమానులతో మాట్లాడి మున్సిపాలిటీకి పన్నులు చెల్లించే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. సరైన డాక్యుమెంట్లు లేకపోయినప్పటికీ, మున్సిపల్ కార్యాలయంలో గృహ యజమానులు సంప్రదిస్తే, పనులు వేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పన్నుల విధానం అందరికీ ఆమోదయోగ్యంగా పారదర్శకంగా ఉంటుందన్నారు. ఇంటికి పన్ను లేకపోతే జరిగే నష్టాలను కూడా గృహ యజమానులకు సచివాలయ సిబ్బంది వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్, ఆర్ఐ ప్రదీప్ కుమార్, ఏఈలు కోటేశ్వరరావు, వై మాధవరావు, సచివాలయ అడ్మిన్లు పాల్గొన్నారు.

# టీడీపీకి మరింత బలం చేకూర్చాలి

**పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ,**
**అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శం**
**జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా**
**టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**
**పార్టీ జెండా ఆవిష్కరించిన జిల్లా టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ**
**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)**

తెలుగుజాతి ఆత్మగౌరవ నినాదంతో, బడుగు-బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకు మహానాయకుడు అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రకాశం జిల్లా తెదేపా కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి నేతలు, కార్యకర్తలు పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తెదేపా జెండా ఆవిష్కరించి, పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను హర్షాతిరేకాల మధ్య జరిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి హాజరైయ్యారు. ముందుగా నందమూరి తారక రామారావు విగ్రహానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ , మాగుంట శ్రీనివాసుల రెడ్డి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. అనంతరం పార్టీ నేతలతో కలిసి నూకసాని బాలాజీ జెండా ఆవిష్కరణ చేశారు. ముఖ్య అతిథిగా మాగుంట శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీ స్థాపనతో తెలుగు ప్రజలకు గౌరవం పెరిగింది. ఈ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి. కష్టకాలంలోనూ పార్టీని నిలబెట్టిన కార్యకర్తల పట్టుదల అభినందనీయం. మనమందరం కలిసి పార్టీకి మరింత బలం చేకూర్చాలి అని అన్నారు. ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 43 ఏళ్లుగా ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని, ఇది కార్యకర్తల త్యాగం, నిబద్ధత, పట్టుదల వల్ల సాధ్యమైందని పేర్కొన్నారు. పీక పై కత్తి పెట్టినా 'జై తెలుగుదేశం' నినాదమే వినిపించే కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ మన తెలుగుదేశం. అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ పుట్టుక ముందు ఒక విధంగా, ఆ తరువాత మరొక విధంగా మారిపోయిందని, తెలుగుదేశం పార్టీ వల్లే తెలుగు రాష్ట్రాల్లో అనేక సంస్కరణలు, అభివృద్ధి సాధ్యమయ్యాయి అని పేర్కొన్నారు. కోటికి పైగా సభ్యత్వాలతో తెలుగుదేశం పార్టీ ప్రజల్లో తిరుగులేని ఆదరణ పొందింది. మన తెదేపా జెండా రెపరెపలాడేలా చేస్తున్న నాయకులు, కార్యకర్తల త్యాగాలకు ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలియజేయాలి అని డాక్టర్ నూకసాని బాలాజీ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడా సుజాత, జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ వైవి సుబ్బారావు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శులు అడకా స్వాములు, షేక్ కరిముల్లా, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోరుబోయిన గంగరాజు యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆవుల శ్రీను, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుమర్తి హగ్గయ్య రాజు, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి నాళం నరసమ్మ, రాష్ట్ర రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల విభాగ రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీమ్, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు కామేపల్లి శ్రీనివాసరావు, ఒంగోలు పార్లమెంట్ అధికారి ప్రతినిధి శాసనాల వీరా బ్రహ్మం, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి వెంకటేశ్వర్లు, ఒంగోల్ పార్లమెంట్ కార్యదర్శులు కేశన శేషమ్మ, గంగవరపు పద్మావతి, సంగా తిరుపతిరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు రావుల పద్మజ, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి, బీరం అరుణారెడ్డి, రెడ్డెమ్మ, బీసీ సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బేళ్ల శ్రీనివాసరావు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ బడే సాహెబ్, సీనియర్ నాయకులు నల్లూరి అశోక్, 20వ డివిజన్ అధ్యక్షులు బి.హరిబాబు, బీసీ సాధికార జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పందిళ్ళపల్లి శ్రీనివాసరావు, బీసీ సాధికార రాష్ట్ర ముదిరాజ్ సంఘ సభ్యులు ఈర్ల విజయ్ కుమార్ రాజు, చట్టాడ శ్రీ వైష్ణవ రాష్ట్ర బీసీ సాధికార సభ్యులు తిరువనవల్లి లక్ష్మీనారాయణ, బిసి సాధికార దర్శి నియోజకవర్గ రజక సంఘ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, జిల్లా సాంస్కృతి విభాగ అధ్యక్షులు వెన్నా బోడి రెడ్డి, సాంస్కృతి విభాగ కమిటీ సభ్యులు చల్లా నాగేశ్వరమ్మ, అంగలకుర్తి నరసింహం, రామకృష్ణ, తాత ప్రసాద్, పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, తెదేపా రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నేతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే టీడీపీ లక్ష్యం
## నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

**యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు**






**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 29)**

యర్రగొండపాలెం పట్టణంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎరిక్షన్ బాబు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ఎరిక్షన్ బాబు గారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని ధైర్యం అందించారు. నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యమని, ఈ 9 నెలల కాలంలోనే గత ఐదేళ్లు లేని అభివృద్ధి చేసి చూపించామని కార్యకర్తలకు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)**

అట్టడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ 43 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ ఆధ్వర్యంలో శనివారం ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నేతలు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పార్టీ ఆవిర్భావం నుంచి అదే పార్టీలో నేటికి కొనసాగుతున్న పార్టీ రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో 43 సంవత్సరాలు క్రితం పార్టీని స్థాపించడం జరిగిందని అన్నారు. నాటి నుంచి నేటి వరకు అదే పార్టీలో నేను కొనసాగడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. తెలుగు వారికి అంతర్జాతీయంగా ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ ఎన్టీ రామారావు కాగా, అలాగే పరిపాలన దక్షితలో విశ్వవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న గొప్ప వ్యక్తి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఎన్టీ రామారావు మొదట్లో ముఖ్యమంత్రి కాగానే రాష్ట్రంలో పరిపాలన రంగంలో అనేక వినూత్న సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. అందులో భాగంగానే తెలంగాణ లో పటేల్, కోస్తా ఆంధ్రలో కరణం వ్యవస్థలను రద్దుచేసి మండల ప్రజా పరిషత్ వ్యవస్థను తీసుకుని రావడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే పేదలకు కేజీ ఒక రూపాయికే బియ్యం అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీ రామారావు అని అన్నారు. టిడిపి ప్రాంతీయ పార్టీ అయినప్పటికీ జాతీయ భావాలతో దేశ రాజకీయాలలో అనేక దఫాలుగా చక్రం తిప్పి దేశ ప్రజల ఆదారాభిమానాలను చూరగొన్నదని శాసనాల అన్నారు. టిడిపికి చెందిన బాలయోగి (దళితుడిని) లోక్ సభ స్పీకర్‌గా, అలాగే ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ అబ్దుల్ కలాం ను రాష్ట్రపతి పదవికి ఎంపిక చేయడంలో టీడీపీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం ప్రజలను కోరారు.

## మెట్టు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 29)**

యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సూచనలతో తెలుగుదేశం పార్టీ పెద్దారవీడు మండల అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శనివారం టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవరాజుగట్టు గ్రామంలోని మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద పెద్దారవీడు మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు ఫొటోకు పాలాభిషేకం చేసి, తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మెట్టు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... 43 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ తెలుగువారి మదిలో శాశ్వత స్థానం పొందిందని, ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ కార్మికుడి కష్టం నుండి వచ్చిన పార్టీ అని గుర్తుచేశారు. చంద్రబాబు తెలుగుదేశం పార్టీని అంతర్జాతీయంగా ఉన్న తెలుగువారి గుర్తింపుని చాటి చెప్పిన మహా నేత అన్నారు. పార్టీకి కార్యకర్తలే వెన్నుముక అని పార్టీ కార్యకర్తల సంక్షేమమే టీడీపీ లక్ష్యమని, తెలుగు దేశం పార్టీలో మనమందరం కుటుంబ సభ్యులమని, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ను 2047 మోడల్‌తో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గుమ్మా గంగరాజు, ఎంపీటీసీ దండా వెంకటేశ్వరరెడ్డి, మండల ఉపాధ్యక్షులు పాముల పోలరాజు, తెలుగు యువత అధికార ప్రతినిధి నందిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఏనుగుల నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు అబ్దుల్లా, బద్వీడు చెర్లోపల్లి సర్పంచ్ ఆకుమళ్ళ శ్రీనివాస రెడ్డి, ఐటీడీపి అన్నెం నాగేశ్వర రెడ్డి, రాగాల ఈశ్వర్,సీనియర్ నాయకులు అన్నెం చిన్న సత్యనారాయణ రెడ్డి, మెట్టు రామిరెడ్డి, ఆనేకాళ్ళ శివా రెడ్డి, ఆనెకాళ్ళ చిన్న రామిరెడ్డి, మెట్టు క్రిష్ణా రెడ్డి, మెట్టు మల్లా రెడ్డి,సయ్యద్ ఖాసీమియా, నులక నాశరహ్మద్, శీలం రామ్మోహన్ రెడ్డి, గూడా యల్లా రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్, కటికల ఆదాము, మోదీషు, ఇమ్మానుయేల్, భూదాల పెద్ద గురవయ్య మరియు తెలుగు దేశం పార్టీ యువ నాయకులు ఆనెకాళ్ళ శ్రీనివాస రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఉగాది ఉత్సవాలకు సన్నాహాలు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 29)**

జిల్లాలో శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది ఉత్సవాలను 30వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం ఎదురు గల ఎపి హెచ్ ఆర్ డి సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పండుగ రోజు తెలుగుదనం ఉట్టిపడేలా ఆడిటోరియంను తీర్చిదిద్దడంతోపాటు, మామిడి తోరణాలు అరటి బోదెలు, రంగవల్లులు తదితర అలంకారాలను చేపట్టాలని జిల్లా ఉద్యాన శాఖ మరియు ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ను ఆదేశించినట్లు ఆయన తెలిపారు . పంచాంగ శ్రవణానికి సంబంధించి పురోహితులను, పూజకు అవసరమైన వస్తు సామాగ్రిని సమకూర్చుకోవాలని,షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి, తదితర అల్పాహార ఏర్పాట్లను చేయాలని దేవాదాయ శాఖ అధికారిని ఆదేశించినట్లు తెలిపారు. తెలుగుదనం ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని, పిడి డిఆర్‌డిఏను ఆదేశించినట్లు తెలిపారు. ఉగాది పురస్కారాల గ్రహీతలను ఎంపిక చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి, సాంఘిక సంక్షేమశాఖ అధికారి, బీసీ సంక్షేమశాఖ అధికారి, దేవాదాయశాఖ, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వారికి శాలువాలు, మెమంటోలు, బహుమతులు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారికి ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. వేడుకలు జరిగే పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులతో పాటు త్రాగునీటి సదుపాయం, అతిథులు కూర్చోవడానికి పరుపులు తెల్లటి వస్త్రంతో ఏర్పాటు చేయాలని బాపట్ల,మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం ఎవరు మిస్ కాకుండా ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులను ఆహ్వానించాలని బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించినట్లు తెలిపారు. అందరూ అధికారులతో సమన్వయం చేసుకొని కార్యక్రమం విజయవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పర్యాటక శాఖ అధికారిని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

## ప్రభుత్వ వైద్యశాలలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 29)**

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెం పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్) ఆధ్వర్యంలో అన్ని వార్డు ల్లోని రోగులకు, బాలింతలకు బ్రెడ్లు, పండ్లను అందజేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తి తెలుగుజాతికి గర్వకారణమని, ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు కృష్ణా రెడ్డి, శివానంద రావు, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి దొంతా వెంకట్రావు గౌడ్ , బూత్ ఇంచార్జ్ లు నక్కా రాములు, పమిడిమర్రి కిషోర్, షేక్ వలి, బొందిలి కిషోర్ సింగ్ , షేక్ ఇమ్రాన్, షేక్ అజారుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## అక్కంపేటలో అంగరంగ వైభవంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం







**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం పతాక ఆవిష్కరణ చేసి చిన్నారితో కేక్ కట్ చేయించారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి పై పూలవర్షం కురిపించి అక్కంపేట టీడీపీ నాయకులు ఆత్మీయ స్వాగతం పలికారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడైన నందమూరి తారక రామారావు టీడీపీని స్థాపించి 43 ఏళ్లు కావడం ఆనందంగా ఉందన్నారు. సామాజిక పింఛన్, పక్కా ఇళ్లు, రూ. 50కే హార్స్ పవర్ విద్యుత్, మహిళలకు ఆస్తిహక్కు, మండల వ్యవస్థ ఏర్పాటు తదితర ఎన్నో సంస్కరణలకు రూపకర్త ఎన్టీఆర్ అన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఒకే పార్టీలో కొనసాగడంతో పాటు మూడు తరాల నేతలైన నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబుతో కలిసి పనిచేసే అవకాశం నాకు దక్కడాన్ని అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.

## గుట్లపల్లి మస్తానమ్మ ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)**

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు ఒంగోలు 46వ డివిజన్ కార్పొరేటర్ గుట్లపల్లి మస్తానమ్మ టీచర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే టిడిపి ఆవిర్భవించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విభిన్నప్రతిభావంతుల ఉపాధ్యక్షుడు గుట్లపల్లి సాయిజనార్ధన్, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు గుట్లపల్లి శ్రీమన్నారాయణ, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పోకల వాసు, పిచ్చయ్య, రవి, కొండపనాయుడు, శ్రీను, ధనలక్ష్మీ, భాగ్యలక్ష్మీ , వేణు, రమేష్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## 27 డివిజన్‌లో పప్పు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)
టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల ఆదేశాల మేరకు 27 డివిజన్ యూనిట్ ఇన్చార్జి పప్పు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా డివిజన్లో టిడిపి జెండా ఆవిష్కరణ నిర్వహించారు. పేద బడుగు ,బలహీన వర్గాలకు అండగా నిలబడే పార్టీ తెలుగుదేశం పార్టీ అని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు కటారి నాగేశ్వరావు, సీనియర్ నాయకులు తుము సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జ్ పాలూరి వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు కొల్లిపల్లి సురేష, డివిజన్ సీనియర్ నాయకులు సుబ్బారావు,జూటూరి కృష్ణ,బూత్ కన్వీనర్ వాకాటి వెంకటేశు, ఇంచార్జ్ నారాయణ శివ, కొరవాది సాయి సాయి పాటికొండ సిద్దయ్య,కుడుములు కుడుములు సుబ్బారావు, కే.నవీను విన్. తన్నీరు ప్రసాదు. కే లక్ష్మణ్, శ్రీ ఆంజనేయులు, సుబ్రమణ్యం, ఇత్తడి కన్నా,ఎం. ప్రసాద్, రెహమాన్, శివరామకృష్ణ అనంతరంలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వాళ్లకు కార్డులు పంపిణీ చేశారు.

## నియోజకవర్గంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 29)
నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవంను టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 43 సంవత్సరాల క్రితం పేద బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన అన్న ఎన్టీఆర్ ముందు చూపుతో చంద్రబాబు నాయుడు పాలన దక్షితతో ఇప్పటికీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి కొనసాగుతుందని, తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు, బలహీన వర్గాల పార్టీ అని కొనియాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో, గ్రామాలలో కేకులు కట్ చేసి 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కందుల రోహిత్ రెడ్డి, ఆయా మండలాల పార్టీ అధ్యక్షుడు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షుడు పియస్ఆర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)
ప్రకాశం జిల్లా ప్రజలకు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్‌కు మద్దిపాడు మండల,పెద్దకొత్తపల్లి పంచాయతీలోని ప్రజలకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మద్దిపాడు మండల తెలుగు యువత మాజీ అధ్యక్షుడు పియస్ఆర్ ఈ సంవత్సరం ప్రజలందరూ పాడి పంటలతో ఆయువు ఆరోగ్యాలతో సిరి సంపదలు కలిగి ఉండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని మద్దిపాడు మండల మాజీ తెలుగు యువత అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు తెలిపారు.

# సహకార సంఘాల కంప్యూటరీకరణ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 29)
శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలలోని సహకార సంఘాల వివరాలను కంప్యూటరీకరణ చేయుటలో అధికారుల అలసత్వంపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తి పరిచారు. కంప్యూటరీకరణ ఆలస్యమునకు గల కారణాలపై అధికారులతో ఆయన ఆరా తీశారు. గుంటూరు జిల్లా పరిధిలోని 44 సహకార సంఘాలలో 32 సంఘాల వివరాలను కంప్యూటరీకరణ చేయడమైందని అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన 12 లో 8 వివరాలను వెంటనే పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటామని గుంటూరు జిల్లా డిసిసిఎం జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ప్రకాశం జిల్లాలోని 68 సహకార సంఘాలలో 36 కంప్యూటరీకరణ చేయడమైనదని, మిగిలిన 32లో 22 సంఘాల వివరాలను 2 రోజుల్లో పూర్తి చేస్తామని ప్రకాశం జిల్లా సీఈవో జిల్లా కలెక్టర్ కు వివరించారు. గుంటూరు జిల్లాలో 4, ప్రకాశం జిల్లాలో 6 సంఘాల వివరాలు కంప్యూటరీకరించుటలో వచ్చే సమస్యలను పరిష్కరించవలసిందిగా పై అధికారులకు తెలియజేయడమైనదని, వారి నుంచి పరిష్కార మార్గం తెలిపిన వెంటనే మొత్తం వివరాలను కంప్యూటరీకరణ చేయుటకు చర్యలు తీసుకుంటామని ప్రకాశం, గుంటూరు జిల్లాల సీఈవోలు కలెక్టర్‌కు తెలిపారు.వివరాలను కంప్యూటరీకరణ చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సిహెచ్ సాంసన్,జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ అధికారి కె.యలమందరావు, గుంటూరు, ప్రకాశం జిల్లా సీఈవోలు, తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ పర్వతరెడ్డితో 53వ డివిజన్ వైసిపి నేతలు భేటి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)
నెల్లూరు రాంజీ నగర్ ఆఫీసులో వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని 53వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు వెంగళ్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ లో నెలకొన్న సమస్యలపై చంద్రశేఖర్ రెడ్డి చర్చించారు. ఎలాంటి అపోహలకు లోను కాకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా పనిచేయాలని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వారికి సూచించారు. కార్యకర్తలు అందరికీ తాను అండగా ఉంటానని పార్టీలో అందరికీ సమ ప్రాధాన్యత కల్పిస్తానని తెలిపారు.



## బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి టీడీపీ కృషి

### ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, మార్చి 29)
తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం తనియాలి పంచాయితీ, పూల తోట పంచాయతీ, కల్లూరు పంచాయతీ దొరవారి సత్రం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పంచాయితీలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంచాయితీలో ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దొరవారి సత్రం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేమసాని శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు,బలహీనవర్గాల అభివృద్ధికోసమే కృషిచేస్తుందని కొనియాడారు. నాడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీను స్థాపించి పేదల అభివృద్ధికోసం పాటుపడితే, నేడు నారా చంద్రబాబు నాయుడు ఆశయాలను కొనసాగిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీలకు అభివృద్ధికోసమే పని చేస్తున్నారన్నారు. రానున్న రోజులలో పేదరికాన్ని నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 అనే కార్యక్రమాన్ని తీసుకొస్తున్నాని తెలిపారు. ఈ పథకం సక్రమంగా అమలు జరిగితే పేదరిక నిర్మూలన చేయవచ్చుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తనయాలి మాజీ సర్పంచ్ గుత్తా ప్రమీలమ్మ, దొరవారిసత్రం మండలం తెలుగు యువత అధ్యక్షులు సంచి విజయకుమార్ పాదెళ్ళ కరుణాకర్ రెడ్డి, పున్నేపల్లి చెంచుకృష్ణయ్య, గొంజి పీరయ్య, వల్లాం చంద్రయ్య, బట్టా వీరరాఘవులు, రమేష్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు,కరప కామాక్షయ్య, పాల్చూరు విజయ్, పిండిబోయిన వెంకటకృష్ణయ్య, మోపూరు వెంకట్రామయ్య, తోట సతీష్ ,మాజీ జెడ్పిటిసి ఇట్టగుంట వెంకటరత్నయ్య , చిట్టి బోయిన చెంగయ్య ప్రసాద్ నాయుడు, రవి నాయుడు, గ్రామ ప్రజలు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టంపై అవగాహన పిల్లల రక్షణకు ముఖ్యమైన చట్టం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)
పిల్లలపై లైంగిక వేధింపుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం 2012లో ప్రవేశపెట్టిన పోక్సో చట్టం ఎంతో కీలకమైనది అని పోక్సో కోర్టు న్యాయమూర్తి మిస్ కే.శైలజ అన్నారు. ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పివిఆర్ బాలికల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ చట్టం ప్రకారం, 18 ఏళ్ల లోపు పిల్లలపై లైంగిక దాడి, వేధింపు, చిత్రహింస వంటి నేరాలకు కఠినమైన శిక్షలు విధించబడతాయి. ఈ చట్టం ద్వారా పిల్లలకు న్యాయం అందించడానికి ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయబడి, వేగంగా విచారణ చేపట్టేందుకు ప్రత్యేక ప్రోత్సాహం కల్పించబడుతోంది. నిందితులకు యావజ్జీవ కారాగార శిక్షలు కూడా విధించే అవకాశం ఉంది. పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు మరియు పోలీసు శాఖలు ఈ చట్టం గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలి. పిల్లల భద్రతకు సంబంధించి ఏవైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే చైల్డ్ లైన్ (1098) లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలన్నారు. అందరూ కలిసికట్టుగా పని చేస్తేనే సమాజంలో పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను పూర్తిగా అరికట్టగలమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి ఉపాధ్యాయులు ఆడిగ ప్రతాప్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, న్యాయ సేవ సహాయకులు సతీష్ పాల్గొన్నారు.





## యర్రగొండపాలెంలో ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 29)
యర్రగొండపాలెం పట్టణంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఎన్టీఆర్ సెంటర్ లో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి గజమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టీడీపీ శ్రేణులు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన టీడీపీ జెండా వద్ద ఎరిక్షన్ బాబు గారు జెండా ఆవిష్కరణ చేశారు. పుల్లలచెరువు సెంటర్ నందు గల ఎన్టీఆర్ కృష్ణుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను ఎరిక్షన్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... 43 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ తెలుగువారి మదిలో శాశ్వత స్థానం పొందిందని, ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ కార్మికుడి కష్టం నుండి వచ్చిన పార్టీ అని గుర్తుచేశారు. చంద్రబాబు గారు తెలుగుదేశం పార్టీని అంతర్జాతీయంగా ఉన్న తెలుగువారి గుర్తింపు ని చాటి చెప్పిన మహా నేత అన్నారు. పార్టీకి కార్యకర్తలే వెన్నుముక అని పార్టీ కార్యకర్తల సంక్షేమమే టీడీపీ లక్ష్యమని ఎరిక్షన్ బాబు తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాను కలిసిన మాజీ సైనిక రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 29)
టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును మంగళగిరిలోని సెంట్రల్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు శాలువాతో సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటిసారి ఎన్నికల ద్వారా ఏర్పడిన రాష్ట్ర కమిటీ గురించి, కొత్తగా ఏర్పడిన కమిటీ యొక్క విధివిధానాల గురించి వివరించగా, 130 సంఘాల మద్దతుతో ఒక రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పడటం సంతోషం అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలియ జేశారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తో పాటు ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్, గౌరవాధ్యక్షులు అన్నే రామారావు లు మాజీ సైనిక కార్పొరేషన్ ఏర్పాటు కు అంగీకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపగా, భవిష్యత్తు లో రాష్ట్ర స్థాయి లో ఏర్పడిన కమిటీ తో కార్పొరేషన్ ఏర్పాటు మొదలు అన్ని విషయాలలో ప్రభుత్వం తరపున సంప్రదింపులు జరపటానికి సిద్ధంగా ఉంటాము అని తెలియ జేసి, సంక్షిప్త సమాచారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకు రావటానికి అన్ని విషయాలతో ముందుకు రావాలని టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలియజేశారు. కార్యక్రమంలో స్టేట్ అసోసియేషన్ ట్రెజరర్ ఉమామహేశ్వర రావు, సీనియర్ మాజీ సైనికులు సిహెచ్‌వి కృష్ణారావు, మునిపల్లె శ్రీనివాసరావు, రుక్మ ధరరావు, తదితరులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## ప్రజలకు శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

### రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29) ఈ ఉగాది పండుగతో మీ జీవితం సుఖ, సంతోషాలతో ఉండాలని శ్రీ విశ్వ వసు నామ సంవత్సర ఉగాది పండగ మీకు శుభం కలిగించి అష్టైశ్వర్యాలు, భోగా భాగ్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటునట్లు రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలందరూ ఉగాది పండుగ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాలకు అరుణ, అంకమ్మరావుల ఎంపిక





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29) రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉగాది సాహితీ పురస్కారాలకు ఈ ఏడాది ప్రకాశం జిల్లా నుంచి నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, కళామిత్ర మండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మ రావులు ఎంపిక కావడం సంతోష దాయకం అని నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు , కళామిత్ర మండలి ప్రధాన కార్యదర్శి సింహాద్రి జ్యోతిర్మయి ఒక ప్రకటనలో తెలిపారు.నిరంతర సాహితీ సేవలు, పురస్కారాలతో అంకమ్మ రావు , సాహితీ, సమాజసేవలతో అరుణ చేస్తున్న కృషికి ప్రభుత్వ గుర్తింపు, పురస్కారం లభించటం ముదావహమని ఆమె పేర్కొన్నారు. విశ్వావసు ఉగాది సందర్భంగా రేపు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పురస్కారాలు అందుకోనున్న వీరిరువురికి నాగభైరవ సాహితీ పీఠం అధ్యక్షుడు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, డా భూసురపల్లి వెంకటేశ్వర్లు,శ్రీ కృష్ణ దేవరాయ సాహితీ సంస్థ అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు, ఎక్స్ ఎమ్ పిపి నాళం నరసమ్మ,నరసం కోశాధికారి బీరం అరుణ,న ర సం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ మున్నంగి, ఉపాధ్యక్షురాలు మారేపల్లి సూర్యకుమారి,యు.వి.రత్నం,నెమ్మాని సీతారామమూర్తి,కె.బాలకోటయ్య, ఓరుగంటి ప్రసాద్ తదితరులు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## శ్రీ విస్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు

### ఎంపీ మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29) నూతన తెలుగు సంవత్సరం ప్రారంభానికి చిహ్నంగా జరుపుకొనే తెలుగువారి మొదటి పండుగ ఉగాది. నూతన తెలుగు సంవత్సరాది, చైత్రమాసం, పాడ్యమి తిథి, శుక్లపక్షం అన్నీ ఈ పండుగతోనే వస్తాయి. సృష్టి కర్త బ్రహ్మ దేవుడు ఈ రోజు నుంచే సృష్టిని ప్రారంభించినట్లు పురాణాలు తెలియజేస్తున్నాయి. జీవితంలో కష్ట నష్టాలు, సుఖ సంతోషాలు తప్పక ఉంటాయని అన్నిటినీ స్వీకరించాలనేదే ఉగాది పచ్చడి సందేశం. ఈ ఉగాది జిల్లా ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సరమంతా సుఖ సంతోషాలు అందించాలని కోరుకుంటున్నాను. ఈ శ్రీ విశ్వావసు నామ ఉగాది పండుగను పంచాంగ శ్రవణం తదితర సాంప్రదాయ కార్యక్రమాలతో, మంచి క్రొత్త లక్ష్యాలతో సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి జిల్లా ప్రజలందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

### ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29) ప్రకాశం జిల్లా ప్రజలకు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం ప్రజలందరూ పాడి పంటలతో ఆయువు ఆరోగ్యాలతో సిరి సంపదలతో తుల తుగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు.

## ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29) స్థానిక కోటి వీధిలోని ప్రకాశం జిల్లా ముస్లింల సంఘం కార్యాలయంలో హసన్ ఫాతిమా అజీమా చారిటబుల్ ట్రస్ట్ తరపున పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కొంతమంది ముస్లిం మహిళలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు శ్రీనివాసరావు గారు, అజీజ్ గారు మొదలగు వారు పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షులు మహబూబ్ జాన్ గారు మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా పేదలకు తమవంతుగా చీరలు ,దుప్పట్లు, పంపిణీ చేయడం జరిగిందని. అందువలన పేద ముస్లింలు పండుగని సుఖ సంతోషాలతో జరుపుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నారు. ఈ సందర్భంగా ఒంగోలు పట్టణ ప్రజలకు ముందుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లారచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ సమైక్యతకు పవిత్ర రంజాన్ మాసం అలా ప్రముఖమైనది అని ఈ సందర్భంగా పేదలకు దానం చేయడం చాలా మంచిదని కార్యక్రమం నిర్వహించిన మహబూబ్ జాను అభినందించారు.

## 9 గంటలకే సభకు రావాలి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 29) ఏప్రిల్ 2న బయోగ్యాస్ భూమి పూజ కార్యక్రమం పీసీపల్లి మండలం దివాకర్‌పల్లి వద్ద జరగనుందని, ఆ సభకు ఆ రోజు ఉదయం 9 గంటల లోపే కనిగిరి ప్రాంత ప్రజలు తరలిరావాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. శనివారం నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో జరిగిన టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 2 ఉదయం 9 గంటలకే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పారిశ్రామికవేత్త అనంత్ అంబాని లు హాజరవుతారన్నారు. ముఖ్య అతిథులు ఉదయాన్నే రానున్నారని, ప్రజలంతా సమయపాలన పాటించి కార్యక్రమానికి ఉదయాన్నే వచ్చేలా టీడీపీ శ్రేణులు కృషి చేయాలన్నారు. సభకు వచ్చే వారందరికి సభాప్రాంగణం వద్దనే అల్పాహారం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సభ అనంతరం ప్రతి ఒక్కరికీ భోజనం బ్యాగు అందిస్తారన్నారు. సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివస్తే నియోజకవర్గానికి సంబంధించిన మూడు ప్రధాన సమస్యలను సాధించుకోగలమన్నారు. కనిగిరికి ట్రిపుల్ ఐటి, ఇంటింటికి మంచినీటి కుళాయితో పాటు వెలిగొండ ప్రాజెక్టు జలాలు సాధించుకునేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలు తరలివచ్చి ఈ సభను జయప్రదం చేస్తే కనిగిరి ప్రాంతానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. కరువుకాటకాలతో అల్లాడే కనిగిరి ప్రాంత ప్రజలకు రిలయన్స్ బయోగ్యాస్ పథకం ఓ వరమన్నారు. గ్రామస్థాయిలో ప్రతి టిడిపి కార్యకర్త జనసమీకరణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ శ్రీ విశ్వాసు నామ ఉగాది, పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29) ప్రకాశం జిల్లా ప్రజలందరికీ శ్రీ విశ్వాసు నామ ఉగాది, పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలందరూ తెలుగు సంవత్సరాది ప్రారంభమైన ఉగాది పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు కొనసాగించి రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోబోతున్న ముస్లిం సోదరీ, సోదరమణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## 30న శ్రీగిరిలో ఉగాది వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29) ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 30వ తేదీ ఆదివారం విశ్వావసు నామ సంవత్సర తెలుగు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు శ్రీ గిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీవారికి సువర్ణ అష్ట దళ పద్మ పాదార్చన.. సాయంత్రం 6:30 నిమిషాలకు శ్రీవారి ఆస్థాన కార్యక్రమం, వేద పురోహితులు మఠంపల్లి దక్షిణామూర్తి చే పంచాంగ శ్రవణం కార్యక్రమాలు జరుగుతాయి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 29) తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పొదిలి పెద్ద బస్టాండ్‌లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివాలయం ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, సామి రాజా, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంటను కలిసిన ఏపీ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29) ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్, (భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థ ) ఆధ్వర్యంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వారినీ సన్మానించారు. ఈ సందర్భంగా భారతీయ మజ్దూర్ సంఘ్ 70వ వార్షికోత్సవ వేడుకలు సంబంధించి బీఎంఎస్ కరపత్రాన్ని వారికి అందజేశారు. ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ డైరీని వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ఎల్లపుడు అండగా ఉంటానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ టంగా సాంబశివరావు, సీపీడీడీ కంపెనీ సెక్రటరీ పి.ప్రసాద్, కంపెనీ ట్రెజరర్ ఏ.దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగమనార్, కె.ప్రతాప్, గోపీ, ఏఈ. శ్రీనివాసరెడ్డి , కృష్ణ సభ్యులు పాల్గొన్నారు. విద్యుత్తు ఉద్యోగులకు అలాగే కార్మిక సోదరులకు ఉగాది శుభాకాంక్షలు మాగుంట తెలియజేశారు.



## నూతన తెలుగు సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు

### ఆదాల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29) తెలుగు ప్రజలకు నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి శ్రీ విశ్వవసు నామ సంవత్సర (నూతన తెలుగు సంవత్సరం) ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజలందరికీ ఈ నూతన తెలుగు ఉగాది సంవత్సరంలో మేలు జరగాలని, పచ్చని పాడిపంటలు, సిరిసంపదలతో తులతూగాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నానని శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇందుర్తి మారుతీరావు ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29) తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు 19వ డివిజన్ హౌసింగ్ బోర్డులో టిడిపి జెండాను ఎగరవేసి కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 19వ డివిజన్ అధ్యక్షులు ఇందుర్తి మారుతీ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.అరుణ,నరసమ్మ, మరియు క్లస్టర్ ఇంచార్జ్ జూటూరి కృష్ణ, ఎన్ కిషోర్, దగ్గుబాటి వెంకటరావు, జహీర్, సుబ్బారావు, సత్యనారాయణ , మన్నె రామారావు, రమణయ్య, లక్ష్మీనారాయణ , రామ్మోహనరావు, ఐ. భారతి, నాగమణి, ఓబీపీ త్రివేణి, రాజేశ్వరి, భాను, శివ ,సాయి రామ్ , జి శ్రీను, 20వ డివిజన్ ప్రెసిడెంట్ హరిబాబు, రామకృష్ణ, బసవయ్య తదితరులు ఉన్నారు.



# బాపట్లలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు







(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 29) తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బాపట్ల పట్టణంలో నిర్వహించారు. పట్టణంలో 25వ వార్డు సీతారామయ్య హైస్కూల్ వద్ద,23వ వార్డు వివేకానంద కాలనీ పార్క్ వద్ద,14 వ వార్డు త్రవ్వ కాలువ మహాలక్ష్మీ అమ్మ వారి చెట్టు వద్ద,13 వ వార్డు టీటీడీ కల్యాణ మండపం వద్ద,16వ వార్డు భీమవారి పాలెం పార్క్ వద్ద,సూర్యలంక రోడ్డు లో మీ సేవ వద్ద,29 వార్డు బెస్తపాలెం లో, బాపట్ల పట్టణం ఎల్ ఐ సి బిల్డింగ్ వద్ద,బాపట్ల 18వ వార్డులలో తెలుగుదేశం పార్టీ జండా ఆవిష్కరణ చేసిన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సామిరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, ఆయా వార్డు ప్రెసిడెంట్‌లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం అజయ్ ఉన్నతి రుణాల చెక్కులు పంపిణీ చేసిన ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 29)

యర్రగొండపాలెం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు లబ్ధిదారులకు పీఎం అజయ్ ఉన్నతి రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి, స్వయంగా వ్యాపారాలతో ఉన్నత స్థాయికి ఎదగాలానే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సబ్సిడీ రుణాలను అందజేస్తున్నామని, తద్వారా మహిళలలో ఆత్మ స్థైర్యాన్ని నిపడమే కూటమి లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు అధికారులు, కూటమి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే యుటర్న్ దగ్గర జరిగే ప్రమాదాలను అరికట్టండి

### కాటమాల చెన్నకేశవులు

### రెండు నెలల లోపు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన అధికారులు



(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 29)

షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ ఆధ్వర్యంలో కాటమల చెన్నకేశవరావు మంగళగిరి నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ ఆఫీస్ కి వెళ్లి కంభం నుంచి బేస్తవారిపేట పోవు నేషనల్ హైవే రోడ్డులో యూటర్న్ దగ్గర నిత్యము యాక్సిడెంట్లు జరుగుచున్న వని నేషనల్ హైవే ప్రాజెక్టు డైరెక్టర్ ఆఫీస్ మేనేజర్‌ని కలిసి పిటిషన్ ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై ఆయనతో డిస్కర్షన్ చేయగా, రెండు నెలల లోపల ఆ సమస్యను పరిష్కరిస్తామని జగదీష్ హామీ ఇవ్వడం జరిగిందని కాటమాల చెన్నకేశవులు తెలిపారు.

## ముస్లింలకు అత్యంత పవిత్ర మాసం రంజాన్ అందరికీ రంజాన్ శుభాకాంక్షలు







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)

మనుబోలు మండలం అక్కంపేటలో టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ అమీర్ బాషా ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేసిన సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. రంజాన్ మాసంలో మంచి పనులు చేస్తే పుణ్యంగా భావిస్తారు. అందులో భాగంగా మహిళలకు నాణ్యమైన చీరలు అందజేసిన అమీర్ బాషాను ప్రత్యేకంగా సోమిరెడ్డి అభినందించారు.

## రాష్ట్ర హైకోర్టు జడ్జి, నెల్లూరు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి కె శ్రీనివాసరెడ్డిని

### మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ఆనంద్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)

రాష్ట్ర హైకోర్టు జడ్జి, నెల్లూరు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి కె శ్రీనివాసరెడ్డిని శనివారం నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ఆత్మకూరు అభివృద్ధికి కలిసిరండి



### ప్రతిపక్షం, అధికార పక్షం కాకుండా అంతా ఏకపక్షం
### కనీసం ఈ ఏడాది కాలంలోనైనా వార్డుల అభివృద్ధికి కృషి చేయండి
### కౌన్సిలర్‌గా మీ పేరు గుర్తుండేలా ఆత్మ సంతృప్తితో పనిచేయండి
### బడ్జెట్ సమావేశంలో వార్డుసభ్యులకు దిశానిర్దేశం చేసిన మంత్రి ఆనం
### ప్రతి మూడునెలలకొకసారి ఆత్మకూరులో అభివృద్ధి పనుల జాతర
### ఆత్మకూరును అభివృద్ధి చేయడమే ప్రధాన సంకల్పం
### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)

ప్రతిపక్షం, అధికార పక్షం అని కాకుండా అంతా ఏకపక్షంగా ఆత్మకూరు పట్టణ అభివృద్ధిలో మున్సిపల్ వార్డుసభ్యులందరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మకూరు మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశానికి మంత్రి ఆనం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వార్డుసభ్యులుగా మీరు గెలుపొంది నాలుగేళ్లు గడిచిపోయాయని, కనీసం ఉన్న ఈ ఏడాది కాలంలోన్కైనా మీ వార్డుల అభివృద్ధికి, మీ పేరు నిలిచి ఉండేలా ఆత్మసంతృప్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ వైషమ్యాలు, కక్షలకు ఇది సమయం కాదని, ఆత్మకూరు అభివృద్ధికి కలిసికట్టుగా నడిచేందుకు మిమ్మల్ని స్వాగతిస్తున్నానని, అందరూ సమష్టిగా పట్టణ అభివృద్ధికి కృషిచేద్దామని వార్డు సభ్యులను మంత్రి ఆహ్వానించారు. ఆత్మకూరులో ప్రతి మూడునెలలకొసారి అభివృద్ధి పనుల జాతర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రధానం పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. పట్టణంలోని రోడ్లు అధ్వాన్నంగా వున్నాయని సభ్యులు తెలిపారని, రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మున్సిపాలిటీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రూ.53 కోట్ల నిధులు వున్నాయన్న మంత్రి, వీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సభ్యులకు సూచించారు. పాత ఆత్మకూరు మున్సిపాలిటీలో చాలా ఇళ్లు రిజిస్ట్రేషన్ కాలేదని, జాయింట్ కలెక్టర్‌తో



మాట్లాడి ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిని 200 పడకలకు పెంచేందుకు త్వరలోనే రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆత్మకూరుకు విచ్చేయనున్నారని చెప్పారు. ఆత్మకూరులో వున్న సంగం ఐటిఐని త్వరలోనే సంగంలోకి మారుస్తున్నట్లు చెప్పారు. దీని ప్రారంభానికి రాష్ట్ర మానవవనరులు, ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విచ్చేయనున్నట్లు చెప్పారు. త్వరలోనే బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను కళాశాలగా మారుస్తూ భవన నిర్మాణాలకు శంకుస్థాపన కూడా చేయనున్నట్లు చెప్పారు. జూన్, జూలై మాసాల్లో ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. ప్రతి మూడునెలలకొకసారి ఆత్మకూరులో అభివృద్ధి కార్యక్రమాల జాతర నిర్వహించడం, పనులను త్వరగా పూర్తి చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రతి ఏడాది సుమారు రూ.100కోట్ల నిధులను సమీకరించి ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. మంత్రి నారాయణతో మాట్లాడి నుడా, మున్సిపల్ నిధులతో మున్సిపాలిటీని అన్నివిధాల అభివృద్ధి చేస్తామన్నారు. 2009-2014 మధ్యకాలంలో తనహయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఆత్మకూరులో ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. మళ్లీ ఆత్మకూరును అభివృద్ధి చేసుకునే అవకాశం కలిగిందని, ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**రూ.30.36 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం**

సుమారు రూ. 30.36 కోట్ల అంచనాతో తయారుచేసిన ఆత్మకూరు మున్సిపల్ బడ్జెట్‌ను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ప్రారంభ నిల్వ రూ.8.30 కోట్లు, పన్నుల వసూలు రూ.3.43 కోట్లు, ఇతర ఆదాయం : 7.33 కోట్లు, వినోదపు పన్ను రూ.50వేలు, సర్‌చార్జి స్టాంపు డ్యూటీ రూ.1.80 కోట్లు, గవర్నమెంటు గ్రాంట్స్ రూ.12.30కోట్లు మొత్తం రూ.33.17 కోట్లు అంచనాతో బడ్జెట్‌ను తయారుచేశారు. ఇందులో సుమారుగా ఖర్చులు 30.36 కోట్లు కాగా నిల్వ రూ.2.80 కోట్లుగా చూపించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, కమిషనర్ గంగా ప్రసాద్, ఆర్డీవో పావని, వైస్ చైర్మన్ సర్దార్, శ్రావణ్‌కుమార్, ఎక్స్ అఫిషియో సభ్యులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు ఆజ్యం పోసిన మహానీయుడు ఎన్టీఆర్

### రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)

నిరుపేదలకు కూడు గుడ్డ నీడ ఉండాలని సంకల్పించిన మొదటి వ్యక్తి ఎన్టీఆర్ అని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ వేడుకలు జిల్లా పార్టీ కేంద్రకార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి నారాయణ పార్టీ నేతలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి నారాయణతోపాటు మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, అఖిలభారత నందమూరి తారక రామారావు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపాక రమేష్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పీటిసి విజేత రెడ్డి, మహిళా నాయకులు పెనబాక భూలక్ష్మి, టిడిపి నగర ఇంచార్జ్ మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి నారాయణ పార్టీ నేతలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 43 కేజీల కేక్కట్ చేసి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవ నినాదంతో పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్ళుగా రాష్ట్రంలో నూతన శకానికి నాంది పలికారని ఎన్టీఆర్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ అందించిన స్ఫూర్తితో నేడు చంద్రబాబు నాయుడు వాటిని కొనసాగిస్తున్నారన్నారు. అటు సినీ రంగంలో ఇటు రాజకీయ రంగంలో ఎన్టీఆర్ కు ఎవరు సాటి రారని చెప్పుకొచ్చారు. ప్రతి పేదవాడికీ కూడు ,గూడు ,గుడ్డ ఉండాలని సంకల్పించిన మొట్టమొదటి వ్యక్తి నందమూరి తారక రామారావేనని, అదే స్ఫూర్తితో అయన ఆశయ సాధన కోసం సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. గతంలో దేశంలో ఎక్కడైనా పేదల కు ఇల్లు ఇవ్వడం అంటే నాలుగు తాటాకులు , రెండు తాటిమొద్దులు ఇచ్చేవారాని, పక్కా ఇంటికి ప్రణాళిక రూపొందించి అందించిన గొప్ప దార్శనికుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. 2014-19 లో చంద్రబాబు సూచనల మేరకు దేశ విదేశాల్లో పర్యటించి పేదల కోసం నాణ్యమైన 7 లక్షల టిడ్కో ఇళ్లను నిర్మించడం జరిగిందన్నారు. జగన్ ప్రభుత్వం వాటిపై కూడా కుట్రపూరితంగా వ్యవహరించి నిర్వీర్యం చేసిందని మంత్రి నారాయణ మండిపడ్డారు. టిడ్కో ఇళ్లను పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు అందిస్తామని మంత్రి చెప్పారు. అలాగే దేశంలోనే మొదటిసారిగా వృద్ధులకు మహిళలకు వికలాంగులకు పింఛన్ల పథకాన్ని ప్రారంభించిందే టిడిపి ప్రభుత్వమని, 3 వేలు గా ఉన్న సామాజిక పింఛన్‌ను 4 వేలకు పెంచి ఇస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదన్నారు. గత వైసిపి ప్రభుత్వ అసమర్ధ పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైందనీ, అపార అనుభవం తో పాటు, పరిపాలనా దక్షత ఉన్న చంద్రబాబు నాయుడు కుంటుపడ్డ ఆర్థిక పరిస్థితిని గాడిలోకి తీసుకొస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు కొంచెం ఓపిక పడితే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.



# పంట పొలాలను కాపాడుకోవాలి

### మాజీ ఎంపీటీసీ మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 29)

మండలంలోని కరేడు గ్రామ పరిధిలో సోలార్ ప్లాంట్ నిర్మాణానికి ఇండోసోల్ కంపెనీకి 8400 ఎకరాల భూసేకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన జీవో నెంబర్ 43 వ్యతిరేకంగా పోరాడి పంట పొలాలను కాపాడుకోవాలని మాజీ ఎంపీటీసీ మిరియం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం కరేడు గ్రామంలో కరేడు గ్రామ రైతుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన రైతులను ఉద్దేశించి మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ మన జీవనోపాధికి ఆధారమైనటువంటి పంట పొలాలను సోలార్ కంపెనీకి అప్పగిస్తే మన జీవనోపాధిని కోల్పోవటమే గాక సోలార్ కంపెనీ నుంచి విడుదలయ్యి రేడియేషన్ వల్ల క్యాన్సర్ తదితర రోగాల బారిన కూడా ప్రజలు పడతారని మత్స్యకారులు తమ జీవనోపాధిని కోల్పోతారని, కూలీలు వారి ఉపాధిని కోల్పోతారని తెలిపారు. అనేక ప్రాంతాల్లో భూసేకరణ వ్యతిరేకంగా పోరాడి ప్రజలు విజయం సాధించార ని కరేడు ప్రాంతం వేరుశెనగ తదితర పంటలకు ప్రసిద్ధిగాంచిందని అలాగే వరి తదితర ఆహార పంటలకు ప్రసిద్ధిగాంచిందని ఆహారం పండించే పంట పొలాలను కోల్పోతే ఆహార కొరత ఏర్పడుతుందని జీవనోపాధి కొత్త ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, అందువలనమనమంతా సంఘటితంగా పోరాడటం ద్వారానే మన పంట పొలాలను కాపాడుకోగలమని పిలుపునిచ్చారు ఇంకా రైతుల నిర్దేశించి ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కామ్రేడ్ ఆర్ మోహన్ మాట్లాడుతూ రైతులకు జీవనోపాధికి ఆధారమైన పంట పొలాలను రైతులు కూలీలు ఐక్యంగా పోరాడాలని , మోటుపల్లి పోర్టు నిర్మాణానికి వ్యతిరేకంగా అక్కడ ప్రజలు పోరాడి విజయం సాధించారని అలాగే అనేక ప్రాంతాల్లో ప్రజలు భూములు కోల్పోయి నిర్వాసితులుగా మిగిలిపోయారని,ఉపాధి కోల్పోయారని కూలీలుగా మారారని ప్రజల మధ్య అనైక్యత తీసుకువచ్చి భూసేకరణకు పాల్పడతారని అందువలన ప్రజలంతా ఐక్యంగా పోరాడి ప్రజల జీవనోపాధికాధారమైన పంట పొలాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు సోలార్ ప్లాంట్ నుంచి వెలువడి రేడియేషన్ వల్ల చుట్టుపక్కల పంట పొలాలు కూడా పంటలు పండకుండా పడావు పడతాయని, ప్రజలు క్యాన్సర్ బారిన పడతారని పర్యావరణ సమస్యలు కూడా ఏర్పడి ప్రజల ఆరోగ్యం తుంసమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇంకా ఈ సమావేశానికి గ్రామ మాజీ సర్పంచి కోకిలి గడ్డ కృష్ణారావు మాట్లాడుతూ ఇప్పటికే భూసేకరణ జరిగిన కృష్ణపట్నం పోర్టు రామాయపట్నం చెన్నై పాలెం ప్రాంతాలు భూమిని కోల్పోయిన రైతులు ఆవేదన చెందుతున్నారని తెడ్డు శ్రీనివాసులు రెడ్డి, ఆవుల యానాది, పామంజి రామదాసు, కాటం లక్ష్మణరావు, సంకె యేసు, బత్తుల రమణారెడ్డి సింగోతు హనుమంతరావు, కున్నేపల్లి చిన్నయ్య, కసుకుర్తి సుబ్బారావు, వాకా రాజశేఖర్‌రెడ్డి, సవరం పెద్ద వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

### యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, మార్చి 29)

శ్రీ విశ్వావసు నామ సంవత్సరాది సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరికీ గూడూరి ఎరిక్షన్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ, సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని గూడూరి ఎరిక్షన్ బాబు ఆకాంక్షించారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని ఆయన అభిలషించారు. ప్రతి ఇంట్లో, ప్రతి ఒక్కరూ ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని గూడూరి ఎరిక్షన్ బాబు తన సందేశంలో ఆకాంక్షించారు.

# తెలుగు ప్రజల గుండెచప్పుడు టీడీపీ పార్టీ





**రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన పార్టీ తెలుగుదేశం**
**పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు పార్టీ అండగా ఉంటుంది**
**ప్రజలకిచ్చిన హామీలన్నీ తప్పక నెరవేర్చడం జరుగుతుంది**
**టిడిపి 43వ ఆవిర్భావ సభలో**
**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 29)**

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణంలోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన 43వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా తెలుగు ప్రజల ఆరాధ్యదైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలుగుదేశం జెండా ఎగరవేశారు. ముందుగా వలేటివారిపాలెం మండలం ఎమ్మెల్యే గారి స్వగ్రామమైన బడేవారిపాలెం గ్రామంలో జరిగిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొని స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని పోలేరమ్మ గుడి వద్ద, పోతురాజు మిట్ట, శ్రీ రామ్ నగర్ కాలనీ, గుర్రం వారి పాలెం, ఏకలవ్య నగర్ లో జరిగిన ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని తెలుగుదేశం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలుగు ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ అని, పార్టీ స్థాపించిన 9 నెలలోనే అధికారాన్ని కైవసం చేసుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీ... గత 43 సంవత్సరాలు రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి దేశ, రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక గుర్తింపు తెచ్చిందన్నారు. మహానటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు రాష్ట్రంలో తెలుగు ప్రజల గౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. స్వర్గీయ ఎన్టీ రామారావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం వరకు టిడిపి ఎన్నో ఆటంకాలను దాటుకుంటూ నిలబడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, భారతదేశ చరిత్రలోనే ఒక గొప్ప ముఖ్యమంత్రిగా గుర్తింపు పొందారన్నారు. కోటి సభ్యత్వాల నమోదుతో చరిత్ర సృష్టించిన తమ నాయకుడు, యువగళం రథ సారధి నారా లోకేష్ తమ భవిష్యత్తు నాయకుడన్నారు. తాత ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ఆయన నడుస్తున్నారన్నారు. ఎన్టీఆర్... చంద్రబాబు నాయుడు, లోకేష్ స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ 43 సంవత్సరాలలో ఎన్నో ఆటంకాలు, వచ్చినప్పటికీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అండదండలతో ఇప్పటికీ ఎంతో బలంగా ఉందన్నారు. .గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేర్చడం జరుగుతుందన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి ఆదుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించి వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ముందుగా మహనీయులైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఉన్నం వీరాస్వామి, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య చిలకపాటి మధుబాబు షేక్ రఫీ ముచ్చు శ్రీనివాసరావు, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, రవిచంద్ర, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకట సుధాకర్, మురారిశెట్టి సుదీర్, పొడపాటి మహేష్, సుదర్శి శ్యామ్, సవిడిబోయిన వెంకటకృష్ణ, షేక్ సలాం, ముచ్చు వేణు, పులి నాగరాజు, తల్లపనేని రవీంద్ర మహిళా నాయకులు కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, బత్తిన ఆదెమ్మ, ద్రాక్షాయిని, శ్రీలక్ష్మి, ఏస్తేరమ్మ, కంసాని మయూరి అశ్విని, పార్వతీ మరియు అన్ని వార్డుల అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లిం నిరుపేదలకు రంజాన్ తోఫా





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)**

రంజాన్ మాస సందర్భంగా సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 120 మంది పేద ముస్లింలకు స్మార్ట్ ఐఎంఎస్ స్టాఫ్వేర్ కంపెనీ సహకారంతో 1,80,000 వేల రూపాయలు విలువైన కిట్లు, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. స్థానిక చీమకుర్తి రోడ్డులోని సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ నందు ఏర్పాటుచేసిన రంజాన్ తోఫా కార్యక్రమానికి విచ్చేసిన 120 మంది నిరుపేద ముస్లింలకు సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షహనాజ్ , స్మార్ట్ కంపెనీ ఉద్యోగి అనిల్ , సెక్రటరీ సర్దార్ ,స్మార్ట్ ఐఎంఎస్ స్టాఫ్వేర్ కంపెనీ వారి చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాష మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే రంజాన్ తోఫా మా ట్రస్ట్ ద్వారా ఇవ్వడం జరిగిందని, రెండు రోజుల క్రితమే పామూరులో కూడా 50 మంది నిరుపేద ముస్లింలకు రంజాన్ తోఫా ఇవ్వడం జరిగిందని ,అలాగే గతంలో కూడా సంక్రాంతి కానుక , క్రిస్మస్ కానుక కూడా ఇవ్వడం జరిగిందని అంతేకాక మన సమాజంలో బాగా ఇబ్బందికి గురవుతున్న నిరుపేదలకు, వృద్ధులకు వికలాంగులకు, పేద విద్యార్థిని విద్యార్థులకు, వితంతువులకు కిడ్నీ మరియు పక్షవాతం బాధితులకు ఇలా అనేక మందికి మా ట్రస్ట్ ద్వారా దాతల సహాయంతో అనేకమందికి సహాయం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ ఐఎంఎస్ స్టాఫ్వేర్ కంపెనీ సభ్యులు మరియు సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు కొత్తభాష్యం చెప్పిన టిడిపి వినుకొండలో ఘనంగా తెదేపా 43వ ఆవిర్భావ వేడుకలు

**టీడీపీ జెండా ఎగురవేసి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**





**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 29)**

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ బాటలో దేశంలోనే రాజకీయలకు కొత్త భాష్యం చెప్పిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. సంక్షేమనికి నాంది పలికారని, సామాజిక న్యాయానికి అర్థం చెప్పారన్నారు. తెలుగు వారికి ఆస్తిత్వ చిహ్నంగా మన ఖ్యాతిని దశదిశలా చాటిన ఏకైక పార్టీ తెలుగుదేశమేనని స్పష్టం చేశారు. వినుకొండలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో వేడుకలకు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు హాజరయ్యారు. అక్కడ మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆనాడు, ఈనాడు, ఏనాడైె ప్రజలందరికి అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పేదలకుకూడు,గూడు, గుడ్డ, సంక్షేమ పథకాల రూపంలో పార్టీ రికార్డు సృష్టించిందన్నారు. పథకాలు అందించడంలోనూ కొత్తబాట చూపిందన్నారు. నాడు ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం అందిస్తే చంద్రబాబు ఉచితంగా ముందుకు తీసుకెళ్తున్నారని గుర్తు చేశారు. ఎన్టీఆర్, చంద్రబాబు తెచ్చిన అనేకపథకాలు దేశంలోని మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. సవాళ్లు, సంక్షోభాలకు ఎదురు నిలిచిన పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేదవర్గాలకు కొండంత అండగా ఉందన్నారు. తెలుగు దేశం ప్రభుత్వంలో మహిళలకు ఆస్తిహక్కు వచ్చిందని, మహిళలు, వెనుకబడిన వర్గాలు, దళితులకు చేయూతనిచ్చి ఉన్నతస్థానాలకు తీసుకువెళ్లామన్నారు. ఎన్టీఆర్, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ ఆశయాలు ముందుకు తీసుకెళ్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. తెలుగుదేశం ప్రభుత్వాలు ఎప్పుడు ఉన్నా గ్రామగ్రామాన అభివృద్ధి, సిమెంట్ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం జరిగాయన్నారు. ఈ సందర్భంగానే వినుకొండ ప్రాంత ప్రజల అభివృద్దే ఆశయం, పల్నాడు సమగ్ర వికాసమే ధ్యేయంగా పనిచేస్తానని మాట ఇస్తున్నాన్నారు. అందుకు ధనిక, పేద అసమానతలు తగ్గించాలని, పేదలను అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళ్లాలలని చంద్రబాబు కృషి చేస్తున్నారని, ఆయన బాటలోనే తాను కూడా శక్తి వంచన లేకుండా కృషి చేస్తా అన్నారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ, రాజ్యాంగ విలువలను కాపాడుతున్న పార్టీ తెలుగుదేశం మాత్రమే అన్నారు. అందరితో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ షకీల , పట్టణ అధ్యక్షులు ఆయుబ్ ఖాన్ , పీవీ సురేష్, షమీంఖాన్ గారు లాయర్ సైదారావు, మీసాల శ్రీనివాసరావు, పత్తి పూర్ణచంద్రరావు, నరసింహారావు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

# జనసేన రంజాన్ తోఫా పంపిణీలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)**



నమ్మిన నాయకుడు పవన్ కళ్యాణ్ ఆశయ శోధన కోసం ఆత్మహుతి దళం వలె జనసైనికులు పనిచేసి నన్ను గెలిపించారన్న గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ అన్న మరో 15 సంవత్సరాలు కలిసి నడవవలసిన మన జన సైనికులను అన్ని విధాలా ప్రోత్సహించాలని కోరుకుంటున్నట్లు జనసేన నాయకులు కిషోర్ గునుకుల అన్నారు. గూడూరు జనసేన,చిరంజీవి యువత నాయకులు నయీమ్ ఆధ్వర్యంలో పేద ముస్లింకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని గూడూరు షాది మంజిల్‌లో ఏర్పాటు చేసారు. దానిలో ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గూడూరు ఎమ్మెల్యే పాశం రవితో జనసేన,తెలుగుదేశం ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ గూడూరు నియోజకవర్గంలోని మారుమూల తీర ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు ప్రతి జనసైనికులు నిస్వార్థంగా ఒక పైసా ఆశించకుండా సేనాని మాటలపై నమ్మకంతో మమ్మల్ని గెలిపించారు...ఆ విషయం మరిచిపోనని తెలిపారు. అనేక పదవుల్లో ఉన్న తెలుగుదేశం నాయకులు ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ మద్దతు తెలిపి మాకు ధైర్యం నింపి కూటమి ప్రభుత్వం గెలిపించడానికి కారణం అయ్యారు సునిల్ తెలిపారు. అనంతరం ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కిషోర్ గునుకుల మాట్లాడుతూ... భారతీయులందరూ సోదర సోదరీమణులు ఎవరికి కావాల్సిన మతం కులం అనుభవించే స్వేచ్ఛా స్వతంత్రాలు కలిగి ఉన్నారు. ఇదే అంశాన్ని పవన్ కళ్యాణ్ పలుమార్లు ఉచ్చరిస్తారు. కొంతమంది మతోన్మాద శక్తులు మాత్రమే వాటిని వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకుంటారు. ఎలక్షన్ల ముందే గెలుస్తాయని ఊహించిన స్థానాల్లో గూడూరు..పాశం సునీల్ అన్న ఒకరు. దేశం మొత్తం కూడా హిందూ ముస్లిం సోదరులు ఒకే ఇంటి పండుగ వల్లే జరుపుకుంటున్నారు. ముస్లిం సోదరులకు అందరికి కూడా రంజాన్ పవిత్ర మాస శుభాకాంక్షలు. రంజాన్ పండుగ క్రమశిక్షణకు సేవా గుణానికి మారుపేరు కఠినమైన నియమాలతో నిరాహార దీక్షలు చేస్తూ పేదవారికి సహాయం చేస్తూ రంజాన్ సారాంశాన్ని ముందుకు తీసుకెళ్తున్న ముస్లిం సోదరులందరికీ కోరికలు ఫలించాలి. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి ముందుకు తీసుకెళ్లటంలో సఫలీకృతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. గూడూరు సంబంధించిన ప్రజల అవసరాలు తెలుసుకుని న్యాయం చేసారన్నారు. పోరాటయోధుడు నయీం ఈ కార్యక్రమాన్ని తన సొంత నిధులతో ఏర్పాటు చేసుకొని జనసేన పార్టీ సేవా గుణాన్ని ముందుకు తీసుకెళ్లారు .వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# తెలుగు సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక ఉగాది పర్వదినం

**విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు**

**ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**

**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 29)**



షడ్రుచులు, సుఖ,దు:ఖాల సమ్మేళనమే జీవితసారం అని చెప్పే ఉగాది పర్వదినం తెలుగువారి సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరమం జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి, సుఖ సంతోషా లు కలగాలంటూ ప్రజలందరికీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శు భాకాంక్షలు తెలియజేశారు. శనివారం ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈ ఉగాది పంచాంగంలో కొత్త పేజీని తెరిచినట్లే.. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకూ యుగాదిగా నిలవాలన్నదే ఆకాంక్షగా అన్నారు. రాష్టంలో ఎన్డీయే ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు తలపెట్టిన ప్రగతియజ్ఞంలో ప్రతి సంకల్పం నిర్విఘ్నంగా నెరవేరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఉగాది సందర్భంగా ముఖ్యమం త్రి చంద్రబాబు ప్రారంభించబోతున్న పీ-4 విధానం ద్వారా పేదరికం లేని సమాజ స్వప్నం సాకారం కావాలని ఆశిస్తున్నా అన్నారు. పేద-ధనిక అన్న అంతరాల పోయి, అందరు ఆనందం, ఆరోగ్యం, సిరిసంపదలతో ఉండాలని, ప్రకృతి సహకరించి పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు.

# తలార్లపల్లిలో టిడిపి ఆవిర్భావ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, మార్చి 29)**



రాజెండ్ల మండలంలోని తలార్లపల్లిలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూజెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మీసాల మురళీ కృష్ణ యాదవ్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి బడుగులకు, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించారని అన్నారు. నందమూరి తారక రామారావు ఆ రోజుల్లో పేదవాడికి కడుపునిండా అన్నం తినాలని, కూడు,గూడు, గుడ్డ అనే నిదానంతో తెలుగుదేశం పార్టీ స్థాపించారని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ పేదల పార్టీ అనీ, పార్టీ జెండాలోనే రైతు గుర్తుగా నాగలి, అలాగే కార్మికుని యొక్క గుర్తుగా చక్రం, ప్రతి ఒక్క పేదవాడికి ఇల్లు ఉండాలనే నిదానంతో తెలుగుదేశం పార్టీ ఆరోజు స్థాపించారని అన్నారు. ఆ రోజు నుంచి ఈరోజు వరకు అదే నినాదంతో తెలుగుదేశం పార్టీ కొనసాగుతుందని, ఆకలితో ఏ ఒక్క పేద వాడు ఉండకూడదని పేదవారికి కడుపునిండా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లలో స్థాపించడం జరిగిందన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది అన్న క్యాంటీన్ల ద్వారా తమ ఆకలి తీర్చుకుంటున్నారని తెలియజేశారు. రాష్ట్రంలో పేదరికం లేకుండా, పేదరిక నిర్మూలన దిశగా బడుగు బలహీనుల అభ్యున్నతికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. అలాగే వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికై ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఎనలేని కృషి చేస్తున్నారని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారని ఆయన తెలిపారు. తలార్లపల్లి తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ ఒంటేరు ఏడుకొండలు పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, యూనిట్ ఇన్చార్జి కుంట కోటిరెడ్డి, బూత్ కన్వీనర్ వీరాచారి, గుడిపూడి ఏసురత్నం సీనియర్ నాయకులు మాదాల యలమంద, మీసాల క్రిష్ణయ్య, కొలుకులూరి నరసయ్య, కిష్టం ఆంజనేయులు, యరగొర్ల సాంబయ్య మరియు తలార్లపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు

**రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ**





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)

నగరాలు, పట్టణాల్లోని ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని మైపాడు గేట్, నవాబ్ పేట, కుసుమ హరిజన వాడ పద్మావతి గ్రీన్ సిటీ, యలమవారి దిన్నె బలిజ పాలెం తదితర ప్రాంతాల పార్కుల్లో మంత్రి నారాయణ పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ఉదయాన్నే నగరమంతా కలియతిరుగుతూ ప్రజల అవసరాలను నేరుగా వారి ద్వారానే తెలుసుకుని పరిష్కరించే విధానానికి తెరలేపిన మంత్రి నారాయణ చర్యలతో స్థానిక ప్రజలు జేజేలు పలుకుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తాము పరిపాలించిన 2014-19లో రాష్ట్రంలోని మున్సిపాలిటీలను అత్యున్నతంగా తీర్చిదిద్దిన ఘనత తమదేనని అన్నారు. నగరాలు, పట్టణాల్లో ఏ సి బస్ స్టాప్, ఎన్టిఎన్ రోడ్లను నిర్మించామని, అదే విధానం ఇప్పుడు దేశమంతటా పాటిస్తున్నారని తెలిపారు. ప్రజావసరాలను పక్కన పెట్టిన గత ప్రభుత్వ నిర్వాకాలతో ఏసి బస్ స్టాప్‌లు మూతపడ్డాయని తిరిగి వాటిని వాడుక లోనికి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. అదేవిధంగా గ్రీన్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలను అత్యున్నతంగా తీర్చిదిద్దుతామన్నారు. అదేవిధంగా ఎన్ టి ఆర్ సుజల స్రవంతి పథకాన్ని పునరుద్ధరించి పట్టణాల్లో రు.2కే 20 లీటర్ల తాగునీరు అందిస్తామని తెలిపారు. నెల్లూరు నగరంలోని పార్కులను పాఠశాలను పరిశీలించి మెరుగైన వసతులు కల్పిస్తున్నామన్నారు. 4 వ డివిజన్ లోని జాకీర్ హుస్సేన్ నగర్ పార్క్ కు రెండు వైపులా మంచి అనువైన ఖాళీ స్థలాన్ని గుర్తించామని, వాటిలో షటిల్, వాలీబాల్ కోర్టులను ఏర్పాటు చేయవలసిందిగా మున్సిపల్ అధికారులకు తక్షణ ఆదేశాలు అందజేశారు. అలాగే పార్కులో అనువైన స్థలం ఉన్నందున, చిన్న చిన్న పుట్టినరోజు వేడుకల నిర్వహణకు అనుకూలంగా 40 , 40 సైజులో వినూత్నంగా పూర్తి అద్దాలతో గది నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఇస్లాం మతంలో జకత్‌కు ప్రత్యేక స్థానం రంజాన్ పండుగ సందర్భంగా ఐదో డివిజన్ సత్యనారాయణపురంలో లెక్కల వెంకారెడ్డి ఆధ్వర్యంలో 500 మందికి రంజాన్ తోఫాను చేసిన మంత్రి నారాయణ పంపిణీ చేశారు. ఇస్లాం మతంలో జకత్‌కు ప్రత్యేక స్థానం ఉందని, తాము సంపాదించిన దాంట్లో కొంత సమాజానికి ఖర్చు చేయాలని సంకల్పించడం మంచి నిర్ణయమన్నారు. లెక్కల వెంక రెడ్డి ఇతరులకు ఆదర్శంగా నిలిచారన్నారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. మే నెలాఖరులోగా తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుతున్న పిల్లలు ఉంటే అంతమందికి 15వేల చొప్పున అందిస్తామని, అలాగే ఎన్టీఆర్ రైతు భరోసా కింద రైతులకు 20 వేలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, ఇతర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత మెహందీ ఈవెంట్‌కు హాజరైన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)

నెల్లూరు 4 వ డివిజన్ కుద్దుస్ నగర్ లో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వైసిపి నాయకులు యస్దాని ఫ్రెండ్స్ సర్కిల్ ఏర్పాటు చేసిన ఉచిత మెహందీ ఈవెంట్ కార్యక్రమానికి వైసిపి మైనార్టీ నాయకులతో కలిసి నెల్లూరు వైసీపీ సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మెహందీ ఈవెంట్‌ను పరిశీలించి.. అందుకు సంబంధించిన విషయాలను, అక్కడవారిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా.. ప్రతి ముస్లిం సోదర, సోదరీమణులు, సమాజం బాగుండాలి, అందులో మనముండాలి.. అన్న బావనతో ఉపవాస దీక్షలు చేపడుతుండడం అభినందనీయమని తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా నెల్లూరు నగర నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.. అనేక కార్యక్రమాలు నిర్వహించి.. ముస్లిం సోదర సోదరీమణులకు.. తోడ్పాటు గా నిలుస్తున్నారని తెలిపారు ముఖ్యంగా ఈరోజు 42 డివిజన్‌లో మహిళలకు ఉచిత మెహందీ ఈవెంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మహిళలు.. మెహందీకి ఎంతో ప్రాధాన్యత ఇస్తారని.. వారికి అందుబాటులో ఇలాంటి ఈ కార్యక్రమాన్ని యస్దాని ఫ్రెండ్స్ సర్కిల్ ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు హంజా హుస్సేని,వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సిద్ధిక్, కార్పొరేటర్లు కరీముల్లా, ఊటుకూరు నాగార్జున, నీలి రాఘవరావు, మైనార్టీ నాయకులు మున్వర్, అబ్దుల్ మస్తాన్, అలీమ్, జహీద్, బాబా భాయ్, రమీజా, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు సమాజానికి సేవ చేయడంలో ముందుంటారు

**ఏపీ కస్టమ్స్ కమిషనర్ ఆనందకుమార్**





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)

ప్రభుత్వ ఉద్యోగులు సమాజానికి సేవ చేయడంలో ముందుంటారని ఆంధ్రప్రదేశ్ కస్టమ్స్ కమిషనర్ ఆనందకుమార్ పులపాక అన్నారు. శనివారం కొండాయపాళెంలోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన అదనపు వసతులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఏర్పర్చిన రాజ్యాంగం వలన బడుగు బలహీన వర్గాలు పేదలు ఉన్నత స్థాయికి చేరుకున్నారని ఆయన పేర్కొన్నారు. భారత ప్రధాని మోడీ ఆశయాలకు అనుగుణంగా స్వచ్ఛభారత్ సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో ప్రభుత్వ ఉద్యోగులు ముందున్నారని అన్నారు. మాట్లాడిన అతిథులు స్కూల్ ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు చేస్తున్న సేవలను ప్రశంసించారు. పాఠశాలను తన సొంత ఇంటి కంటే ఎక్కువగా తీర్చిదిద్ది దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకెళ్లాడని వారు అభినందించారు. ఈ సందర్భంగా అతిథులు మొక్కలు నాటి నూతనంగా నిర్మించిన వాష్ రూమ్లను కుళాయిలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావును అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ సి నెల్లూరు డైరెక్టర్ ఎస్పీ మనోజ్ కుమార్ అసిస్టెంట్ కమిషనర్ కస్టమ్స్ ఉషా కిరణ్ ఎం ఈ ఓ మురళీధర్ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్ ఉపాధ్యాయులు యస్ యం సి సభ్యులు విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 29)

టంగుటూరి మండలం కందులూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ శ్రావణ్ కుమార్ అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అనేక సౌకర్యాలను ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ బడులను బలోపేతం చేసే దిశలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని గ్రామంలోని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని కోరారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎం.చెంచు పున్నయ్య హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పించి విద్యారంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఇక్కడ బోధిస్తారని ప్రైవేటు బడులను కాకుండా ప్రభుత్వ బడులను ప్రోత్సహించాలని మీ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్చండి అని పిలుపునిచ్చారు. గ్రామ పెద్ద, విద్యాదాత ఉప్పలపాటి రామరాజు మాట్లాడుతూ పాఠశాల ఒక దేవాలయం అని, అందులో విద్యను అభ్యసించే ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. మంచి ఉపాధ్యాయులు ఈ పాఠశాలలో ఉన్నారని వారి ప్రోత్సాహంతో విద్యార్థులు చదువులో రాణించాలని తెలిపారు. మరో ముఖ్యఅతిథి దామచర్ల బసవయ్య మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం కేటాయించడంపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులైన ఆర్. దాసయ్య పాఠశాలకు బీరువాను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి.ఈశ్వరమ్మ, గ్రామ పెద్దలు మన్నం వెంకయ్య, క్లస్టర్ చైర్మన్ నరసరాజు, ఎస్ఎంసి చైర్మన్ కె రజిని, పాఠశాల సిబ్బంది యన్ రాధికారాణి, వెంకటేశ్వర్లు, గంగాధర్‌రెడ్డి, నరేంద్ర ,వెంకట్రావు, ప్రసాదు, భవాని శంకర్, సుభాషిని, వసుంధర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలకు అధికారులకు పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విజేతలకు బహుమతి ప్రధానం జరిగింది.







## టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)

నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణలు పాల్గొన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మంత్రి తాళ్లపాక రమేష్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆవిష్కరించారు.

## శ్రీ విస్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు

**ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)

నూతన తెలుగు సంవత్సరం ప్రారంభానికి చిహ్నంగా జరుపుకొనే తెలుగువారి మొదటి పండుగ ఉగాది. నూతన తెలుగు సంవత్సరాది, చైత్రమాసం, పాడ్యమి తిథి, శుక్లపక్షం అన్నీ ఈ పండుగతోనే వస్తాయి. సృష్టి కర్త బ్రహ్మ దేవుడు ఈ రోజు నుంచే సృష్టిని ప్రారంభించినట్లు పురాణాలు తెలియజేస్తున్నాయి. జీవితంలో కష్ట నష్టాలు, సుఖ సంతోషాలు తప్పక ఉంటాయని అన్నిటినీ స్వీకరించాలనేదే ఉగాది పచ్చడి సందేశం. ఈ ఉగాది జిల్లా ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సరమంతా సుఖ సంతోషాలు అందించాలని కోరుకుంటున్నాను. ఈ శ్రీ విశ్వావసు నామ ఉగాది పండుగను పంచాంగ శ్రవణం తదితర సాంప్రదాయ కార్యక్రమాలతో, మంచి క్రొత్త లక్ష్యాలతో సంతోషంగా జరుపుకోవాలని కోరుచూ ప్రకాశం జిల్లా ప్రజలందరికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మత సామరస్యంతో మమేకమైన విద్యార్థులు





(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 29)

మండలంలోని హజరత్ గూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం పండుగ శోభ సంతరించుకుంది. వెంట వెంటనే వస్తున్న ఉగాది,రంజాన్ పండుగలను పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి సంస్కృతిని ప్రతిబింబించేలా కూచిపూడి,బాంగ్రా భరతనాట్యం తదితర నృత్యాలతో అలరించారు. భువన విజయం రూపకాన్ని ప్రదర్శించి, విజయనగర సామ్రాజ్య వైభవాన్ని,కృష్ణ రాయల కీర్తిని చాటి చెప్పారు. మా పాఠశాలలో ఉన్నాయి. మూడు మతాలు కానీ మా మధ్య లేవు కులమత బేధాలు అంటూ ఉగాది కవితలను ఉత్సాహంగా వినిపించి కవి సమ్మేళనాలతో కనువిందు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకవీటి సరోజ మార్గదర్శకత్వంలో పాఠశాల విద్యార్థులు పండుగ శోభ ఉట్టిపడేలా మమేకమై మత సామరస్యాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హాస్పిటల్‌కు వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు కల్పించండి

**హాస్పిటల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పరిశీలన**

**విధులకు సక్రమంగా హాజరుకాని వారిపై చర్యలు తప్పవు**

**ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి**





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 29)

కందుకూరు పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌కి వచ్చు రోగులకు సరైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు డాక్టర్లకు సూచించారు. శనివారం మధ్యాహ్నం కందుకూరు ఏరియా హాస్పిటల్‌లో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది.. ఈ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచే విధంగా ఉంచాలని, రోగులకు అవసరమైన మందులను అందించాలని, బయటకు మందుల కోసం రాయకూడదని డాక్టర్లకు సూచించారు. గుండెపోటు వచ్చినప్పుడు వాడే అత్యంత ఖరీదైన 40 వేల రూపాయల టెనెక్టెప్లస్ ఇంజెక్షన్ ను ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని, ఇప్పటికే ఇంజక్షన్ల ద్వారా 14 మంది ప్రాణాలు కాపాడటం జరిగిందని తెలిపారు. డాక్టర్లు సకాలంలో ఆసుపత్రికి వచ్చి రోగులకు వైద్యం అందించాలని అలాకాకుండా విధులకు సక్రమంగా రాని ఎడల చర్యలు తప్పని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఆసుపత్రి వద్ద జరుగు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ శకుంతలా దేవి, ఆర్ఎంవో వెంకట రెడ్డి, ఇంద్రాణి, మున్సిపల్ కమిషనర్ కే అనూష, అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య, శిగా తిరుపాలు, మువ్వా భూషయ్య, వంకాయలపాటి మీనా కుమారి మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## విశ్వావాసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 29)

శ్రీ విశ్వావసు నామ సంవత్సరాది సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలందరికీ యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్ని శుభాలు కలగాలని, రాష్ట్రం సుబిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ, సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆకాంక్షించారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని ఆయన అభిలషించారు. ప్రతి ఇంట్లో, ప్రతి ఒక్కరూ ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే తాటిపర్తి తన సందేశంలో ఆకాంక్షించారు.

## నూతన తెలుగు సంవత్సరాదిలో అన్ని శుభాలు జరగాలి

### జిల్లా ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర (ఉగాది) శుభాకాంక్షలు

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)

ప్రకాశం జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ శ్రీ విశ్వావసు నామ సంవత్సర (ఉగాది) శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన తెలుగు సంవత్సరాదిలో జిల్లా ప్రజలకు అన్నీ శుభాలు జరగాలని, పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని, ప్రతీ ఒక్కరూ ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో ప్రశాంత జీవనం గడపాలని ఆకాంక్షించారు. ఉగాది పచ్చడిలో షడ్రుచులు (అనగా ఆరు రుచులు తీపి, పులుపు, లవణము,కారం, చేదు, వగరు) వలె మన జీవితంలో కష్టసుఖాలు, మంచి చెడులు, లాభనష్టాలు ఉంటాయని, వాటన్నిటినీ సంయమనంతో స్వీకరిస్తూ జీవితంలో ముందుకు సాగాలని, ఉగాది పండుగను బంధుమిత్రులతో సాంప్రదాయబద్దంగా సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

## జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)

జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన ముఖ్య కార్యనిర్వహణాధికారి బి చిరంజీవి నిర్వహణలో జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు శనివారం జరిగాయి. సదరు సమావేశములకు ఆయా సంఘములకు సబంధించి ఎమ్మెల్యేలు, జెడ్పీటీసీ సభ్యులు , అధికారులు హాజరయ్యారు. సభ్యులకు పంపబడిన అజెండా ప్రకారం ముందుగా 1, 7 స్థాయీ సంఘములు అయిన పనులు , ఆర్థిక విషయాల పై సమీక్షించుటకు 3 జిల్లాలకు సంబంధించిన అధికారులు హాజరై సమీక్షించారు. అనంతరం 2వ స్థాయీ సంఘం గ్రామీణాభివృద్ధి శాఖ పై అలాగే 3, 4 స్థాయి సంఘాలు వ్యవసాయం, విద్య, వైద్య శాఖల పై సమీక్షించుటకు 3 జిల్లాలకు సంబంధించిన అధికారులు హాజరై సమీక్షించారు. అదేవిధంగా 5, 6 స్థాయీ సంఘములు అయిన స్త్రీ,శిశు సంక్షేమ, సాంఘిక సంక్షేమం సమీక్షా సమావేశములో సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సంతృప్తికరమైన సమాచారం ఇచ్చారు. జిల్లా ప్రజా పరిషత్ స్థాయీ సంఘ సమావేశములకు ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులకు అన్ని శాఖల జిల్లా అధికారులకు ధన్యవాదములు తెలుపుతూ సమావేశం ముగించారు.

## పల్లెపల్లెన పసుపు జెండా రెపరెపలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తోటపల్లి గూడూరు మండలంలోని అన్ని పంచాయతీల పరిధిలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పతాకాలను ఆవిష్కరించి నందమూరి తారక రామారావు చిత్రపటాలకు నివాళులర్పించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నూతనోత్సాహంతో భాగస్వాములయ్యారు ఆ పార్టీ క్యాడర్.

# ఉన్నతంగా ఎదగడానికి కష్టపడటమే ఏకైక మార్గం



రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)

జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి దగ్గరి దారులు ఉండదని ,కష్టపడటమే ఏకైక మార్గమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ఇటీవల జాబ్ మేళా లో ఉద్యోగాలు సాధించిన వారికి నియామక పత్రాలు మంత్రి నారాయణ చేతుల మీదగా అందించారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రామారావు ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సభలో మంత్రి నారాయణ మాట్లాడుతూ కళాశాల ఏర్పడి 60 సంవత్సరాల్లో మొదటిసారిగా 95 శాతం మందికి ఉద్యోగాలు లభించడం అభినందనీయమన్నారు. నెల్లూరులోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పాలిటెక్నిక్ కాలేజీల్లో 95 నుండి 98 శాతం వరకు విద్యార్థులకు ఉద్యోగాలు లభించడం గొప్ప విషయమన్నారు. ఇందుకుగాను ప్రభుత్వం తరఫున ప్రత్యేక చొరవ చూపించి ప్రోత్సాహం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రులకు తల్లిదండ్రుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలన్నారు. చదువుకుంటున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం, ఉపాధి లభించాలని ప్రతి తల్లిదండ్రులు కోరుకుంటారన్నారు. ఎంత కష్టపడితే అంత ఎత్తుకు ఎదుగుతామన్న విషయం ఎవరు మరచిపోకూడదన్నారుఉద్యోగంలో చిన్నా పెద్ద తేడాలు ఉండవని, నిజాయితీగా కష్టపడి పనిచేస్తే ఉన్నత స్థానానికి ఎదగవచ్చునన్నారు. పార్ట్ టైం లెక్చరర్ స్థాయి నుండి నేటి స్థితికి తాను ఎదగడానికి కారణం కేవలం హార్డ్ వర్క్ మాత్రమేనని, ఇప్పటికీ ప్రతి రోజూ 18 గంటలు కష్టపడతానని తెలిపారు. జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి దగ్గరి దారులు ఉండదని కష్టపడి పని చేయటమే ఏకైక మార్గమన్నారు. విస్తారమైన తీర ప్రాంతం రాష్ట్రం సొంతమని, అందుకు అనుగుణంగా వివిధ రకాల పరిశ్రమల స్థాపనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పరిశ్రమలు స్థాపన ద్వారా మాత్రమే యువతకు భవిష్యత్ ఉంటుందన్నారు. కోవూరు చక్కర ఫ్యాక్టరీ స్థలంలో కాలుష్యం లేని ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో నిర్ణయించారన్నారు. వీలైనంత త్వరలో ఆయా రైతుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి పరిశ్రమల స్థాపనకు వేగవంతమైన చర్యలు తీసుకుంటామన్నారు. 95% మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం పట్ల అధ్యాపకులు చేసిన కృషికి తమ అభినందనలన్నారు. అదేవిధంగా కళాశాల ఖాళీ స్థలంలో ప్లే ఎక్విప్మెంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్లు శుభ్రం చేసే ఆధునిక యంత్రాలను ప్రారంభించిన మంత్రి నారాయణ



నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్లో పునరుద్ధరించిన ఏసీ బస్ స్టాప్ ను మంత్రి నారాయణ ప్రారంభోత్సవం చేశారు. సంవత్సరం లో తొమ్మిది నెలలు నెల్లూరులో ఎండవేడిమి అధికంగా ఉంటుందని, వృద్ధులు, చిన్నారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా 2014 - 19 తమ ప్రభుత్వంలో ఏ సి బస్ స్టాప్ లను ప్రారంభించామన్నారు. అయితే గత ప్రభుత్వ నిర్వాకంతో వాటిని మూసివేశారని, తిరిగి వాటిని పునరుద్ధరిస్తున్నామన్నారు. ఇదే సమయంలో మానవ రహితంగా రోడ్లను శుభ్రం చేసే ఆధునిక యంత్రాలను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. నెల్లూరు నగరంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేసి నెల్లూరు నగరాన్ని రాష్ట్రంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, ఇతర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు స్వీయ పరిశుభ్రత పాటించండి

### చెత్త వేయకండి వేయనివ్వకండి

### టిడ్కో హౌసెస్ వద్ద స్వచ్ఛభారత్ నిర్వహించిన జనసేన నాయకులు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాల్లో పర్యావరణ పరిరక్షణ ఒకటి... ఇందులో భాగంగా ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో నూనె మల్లికార్జున్ యాదవ్, జనసేన నాయకులు గునుకుల కిషోర్ అల్లిపురం ఏపీ టిడ్కో హౌసెస్ వద్ద పేరుకొన్న చెత్త చెట్లను క్లియర్ చేసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్త వేయకండి వేయనివ్వకండి అని నిదానముతో 2014 సంవత్సరంలో పూజ్య ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రారంభమైన స్వచ్ఛభారత్ కార్యక్రమం.స్వచ్ఛభారత్ పనిచేసిన వారు మరో తొమ్మిది మందికి ఆ పనిని పురమాయించండి అంటూ పరిసరాలను స్వయంగా పరిశుభ్రపరుచుకునే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ రోజు





ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొందిన విషయం తెలిసిందే. ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ సూచనల్లో పేరుగకుపోయినని చెత్తాచెదాలను క్లియర్ చేసి స్వచ్ఛభారత్ కి పిలుపునిచ్చి హౌసెస్ వద్ద నివసిస్తున్న ప్రజలకి చుట్టు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యతను తెలియజేసారు. అజయ్ సూచనలతో ప్రతివారం శనివారం నాడు స్వచ్ఛభారత్ నిర్వహిస్తామని తెలిపారు. భారతదేశంలో సహజవనరుల ఖని,మన నిర్లక్ష్య తో దానిని పర్యావరణాన్ని కప్పి కలుషితం చేస్తున్నారని, స్వయంగా పరిశుభ్రత పాటించి ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా అనారోగ్యాలు బారిన కాకుండా ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకుని,చుట్టూ ఉన్న పరిసరాలను స్వయంగా పరిశుభ్ర పరిచే బాధ్యతను ముందుకు తీసుకువెల్లాల్సిందిగా పిలుపునిచ్చారు.

## ఉత్తమ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్‌గా ఎస్ఎస్ఎన్ లెక్చరర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని గుంటూరు, ప్రకాశం జిల్లాలకు సంబంధించిన 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పలువురి ఉత్తమ అధికారుల అవార్డులను ప్రకటించారు. ఈ అవార్డులను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే.గంగాధర్ రావు చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. ఒంగోలులోని ఎస్ఎస్ఎన్ కళాశాల లెక్చరర్ ట.రాజేంద్ర బాబు ఎన్ఎస్ఎస్ లో చేసిన సేవలను గుర్తించి ఉత్తమ అండ్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారిగా అవార్డు అందజేశారు. ఈ



సందర్భంగా టి.రాజేంద్ర బాబును ఎస్ఎస్ఎన్ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ వై.సత్యనారాయణ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కళాశాలకు చెందిన లెక్చరర్ రాజేంద్ర బాబు ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా అవార్డు సాధించటం సంతోషకరంగా ఉందన్నారు. ఇప్పటికే యూనివర్సిటీ పరిధిలో ఎస్ఎస్ఎన్ కళాశాలకు 11సార్లు బెస్ట్ రిజల్ట్స్ అవార్డులు సాధించిందని, అలాగే బెస్ట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అవార్డులు సాధించటం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో అధికారులు పి రవితేజ, పి .నీలిమ, ఎస్.కె .నిరూష, వైస్. ప్రిన్సిపాల్, టి. రాజశేఖర్ రెడ్డి, అధ్యాపకులు ఆర్ జోసఫ్, వై. పూర్ణచంద్రరావు అధ్యాపకేతర సిబ్బంది రాజేంద్ర బాబును అభినందించారు.

## డాక్టర్ బుడ్డెపు రవికుమార్ రెడ్డికి గౌరవ డాక్టరేట్ పురస్కారం

### అభినందనలు తెలియజేసిన మైనారిటీ కమిటీ సభ్యులు రెడ్డి డేవిడ్




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, మార్చి 29)

డాక్టర్ బుడ్డెపు రవికుమార్ రెడ్డి గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్, జర్మనీ ద్వారా గుర్తింపు పొందిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. పరాంపర వైద్యం మరియు సామాజిక సేవలో విశేషమైన సేవలను అందించినందుకు ఆయనకు ఈ పురస్కారం లభించింది. ఆయన చేసిన సేవలను గుర్తించి గ్లోబల్ కౌన్సిల్ జర్మనీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టర్ రైట్ ఈ గౌరవాన్ని ఆయనకు ప్రదానం చేసింది. డాక్టర్ బుడ్డెపు రవికుమార్ రెడ్డి తన జీవితంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను భారీ స్థాయిలో నిర్వహించడం ద్వారా అనేక మందికి ఆరోగ్య సేవలను అందించారు. ఆయా సేవలకు గుర్తింపుగా అంబేద్కర్ ఎక్సలెంట్ అవార్డ్, ఇండియన్ గ్లోరీ అవార్డ్, అబ్దుల్ కలాం నేషనల్ అవార్డ్ వంటి ప్రతిష్టాత్మక పురస్కారాలను కూడా పొందారు. ఈ పురస్కారాలు ఆయన నిరంతర సేవా భావానికి అద్దం పడుతున్నాయి. ఈ గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని డాక్టర్ బుడ్డెపు రవికుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇది దేవుని కృపగా భావిస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి పురస్కారం తనకు మరింత ప్రేరణను అందిస్తుందని, భవిష్యత్తులో ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ గుర్తింపు సహాయపడుతుందని తెలిపారు. ఈ గొప్ప పురస్కారాన్ని అందించిన సంస్థకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గత 16 సంవత్సరాలుగా వైద్య సేవల ద్వారా అనేక మంది దీర్ఘకాలిక రోగులకు ప్రాణాధారంగా నిలిచిన డాక్టర్ బుడ్డెపు రవికుమార్ రెడ్డి, తన కృషికి ఈ డాక్టరేట్ పురస్కారం లభించిందని భావిస్తున్నారు. ఇది తన జీవితంలో ఒక స్మరణీయమైన సంఘటనగా ఆయన పేర్కొన్నారు. సామాజిక సేవలో తన కృషిని కొనసాగిస్తూ, మరిన్ని ప్రజలకు ఆరోగ్య సేవలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## శ్రీ విశ్వావసునామ ఉగాది పండుగ శుభాకాంక్షలు

### రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)

తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పవిత్రమైన పండుగ ఉగాది సందర్భంగా యావత్ తెలుగు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఉగాది నూతన హంగులను, ఉత్తేజాన్ని, స్ఫూర్తిని అందించే విశిష్టమైన పండుగ. ఈ విశ్వవసునామ సంవత్సర ఉగాది కొత్త ఆశయాలకు, అభివృద్ధి సంకల్పాలకు శ్రీకారం చుట్టే సందర్భం. తెలుగు భాష గొప్పతనాన్ని, సంస్కృతిని, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పే ఈ ఉత్సవం ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలి. దేవతల కృపా కటాక్షాలతో మన రాష్ట్రం అభివృద్ధి బాటలో మరింత ముందుకు సాగాలి. భక్తుల భగవత్ స్మరణ నిలువెల్లా పరిపూర్ణంగా ఉండాలి." అని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం ఆధ్యాత్మిక, సంస్కృతిక వైభవాన్ని నిలబెట్టేలా దేవాలయాల అభివృద్ధికి, ధార్మిక కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని నిశ్చయించుకుంది. ఆలయాల పునరుద్ధరణ, నూతన దేవాలయాల నిర్మాణం, హిందూ ధార్మిక సంక్షేమానికి మరింత బలోపేత చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ విశ్వావసునామ ఉగాది సంవత్సరంలో ప్రతి కుటుంబానికి సుభిక్షత, ఆరోగ్యం, శాంతి కలగాలని, రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా, సంపదతో, ఐక్యతతో కొనసాగాలని కోరుకుంటూ మరోమారు అందరికీ ఉగాది శుభాకాంక్షలు అని మంత్రి తెలియజేశారు.




# ప్రజాశ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

## గాంధీబొమ్మ సెంటర్‌లో ఏసీ బస్ షెల్టర్‌ను ప్రారంభించిన మంత్రి నారాయణ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)

ప్రజాశ్రేయస్సే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. గాంధీబొమ్మ సెంటర్‌లో ఏసీ బస్ షెల్టర్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 2014 లోనే ఏసీ బస్ షెల్డర్లకు శ్రీకారం చుట్టామన్నారు. ఒక్క నెల్లూరులోనే ఆరు చోట్ల ఏసీ బస్సు షెల్డర్లను ఏర్పాటు చేసామన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా ఏపీని ఆదర్శంగా తీసుకొని ఏసీ బస్సు షెల్డర్లు ఏర్పాటు చేసాయి. ఏపీలో అందుకు భిన్నంగా జరిగింది. ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభమైన జగన్ పాలన ఐదేళ్లూ అలాగే కొనసాగింది. మాకు మంచిపేరువస్తుందన్న భావనతో ఏసీ బస్ షెల్టర్ లను గత పాలకులు నిరుపయోగం చేసారు. తిరిగి వాటన్నిటినీ వినియోగంలోకి తెస్తున్నామన్నారు.





# కాటూరివారిపాలెంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 29)

కాటూరివారిపాలెం తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటూరి నారాయణరావు, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మండల తెలుగుయువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, తెలుగుదేశం యువ నాయకులు తానికొండ వెంకట్రావు, బూత్ కన్వీనర్‌లు ఉప్పు బాబు, పోలుదాసు శ్రీను, ఐటీడీపి రావిపాటి ఆంజనేయులు, చెన్నారెడ్డి వెంకటేష్, కాటూరి వెంకటేశ్వర్లు, తానికొండ నరసయ్య, పరిటాల గిరి, గొల్లపూడి వీరయ్య, టీఎన్ఎస్ఎఫ్ మాజీ అధ్యక్షుడు మామిళ్లపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించిన ఎస్ఐ నరసింహారావు



(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 29)

ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు కంభం ఎస్సై నరసింహారావు తన సిబ్బందితో కలిసి కంభం మండలం రావిపాడు గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై నరసింహారావు స్థానికులతో కలిసి గ్రామంలోని పలు సమస్యలపై అరాతీశారు. అలాగే సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాలు అరికట్టడానికి ప్రజలు సహకరించాలని ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానితులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని పోలీసులు ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారని తెలియజేసారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు

## మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 29)

శ్రీ విశ్వావసు నామ సంవత్సరాది సందర్భంగా కందుకూరు నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరికీ మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు కలగాలని, రాష్ట్రం సుబిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని మానుగుంట మహీధర్ రెడ్డి ఆకాంక్షించారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ విశ్వావసు సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని ఆయన అభిలషించారు. ప్రతి ఇంట్లో, ప్రతి ఒక్కరూ ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని మానుగుంట మహీధర్ రెడ్డి తన సందేశంలో ఆకాంక్షించారు.

# 11వ డివిజన్‌లో టీడీపీ జెండా ఎగురవేసిన మేయర్ సుజాత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 11వ డివిజన్‌లో నగర మేయర్ గంగాడ సుజాత తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోను దుర్గ, గుర్రాల రాజ్ విమల్, కపిల్ భాష, డివిజన్లోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాచర్లలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల, మార్చి 29)

మాచర్ల పట్టణంలోని స్థానిక సొసైటీ కాలనీలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై. స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి జెండాను అవిష్కరించారు. ముందుగా మెయిన్ రోడ్డులో ఉన్న పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి అన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే జూలకంటి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాజకీయ క్రమశిక్షణకు కేరాఫ్ టిడిపి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 29)

రాజకీయ క్రమశిక్షణకు కేరాఫ్ గా తెలుగుదేశం పార్టీ నిలుస్తుందని టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాచర్ల పట్టణం, 22వ వార్డులో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలతో నివాళులర్పించారు. కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని యువతకు అన్ని రంగాలలో పెద్దపేట వేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్బన్ కాలనీలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 29)

కంభం అర్బన్ కాలనీలో గిద్దలూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం 60బూత్ ఇంచార్జి గుర్రం వెంకటరాజు 61బూత్ ఇంచార్జి జెడి బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జులు మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం పేద బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా విధానం రూపొందించి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించారని ప్రపంచ స్థాయిలో తెలుగుజాతిని మొదటి స్థానంలో నిలిపే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుతున్నారు అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ నాయకుడు యూనిట్ ఇన్చార్జి సయ్యద్ నూరుల్లా ఖాద్రి( టిడిపి సీనియర్ నాయకులు), మేడిగ శ్రీనివాసులు,కాకర్ల పెద్ద పిచ్చయ్య,దండూరి రామకృష్ణ, సిరిగిరి రాజశేఖర్, కేఎన్ఆర్ మ్యాజిక్ ఆటో హుస్సేన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం స్కూల్లో పిల్లలకు కేకులు పంచి వేడుకలు జరుపుకున్నారు.





# మోరబోయిన బాబురావు ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, మార్చి 29)

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు మోరబోయిన బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తొలుత పార్టీ జండాను నాయకులు, అభిమానుల మధ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ నందమూరి తారకరామారావు జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సాగుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్), టీడీపీ నాయకులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గొట్లగట్టు టీడీపీ నాయకులు పరిటాల సుబ్బయ్య, కాటం రాజు, వేముల శ్రీను, టిడిపి పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# పోక్సో చట్టం పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 29)

చిన్నారులను లైగిక వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె. భరత్ చంద్ర అన్నారు. కనిగిరి మండలం పునుగోడులో శనివారం న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పిల్లలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోక్సో యాక్ట్) పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చట్టంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.పోక్సో చట్టం ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని, 18ఏళ్ల లోపు వయసు గల పిల్లల పై వేధింపులకు పాల్పడకుండా ఈ చట్టం ఉపయోగపడుతుందని తెలిపారు.పిల్లలు సమాజంలో తమ చుట్టూ ఉన్న మానవ మృగాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ 100,చైల్డ్ హెల్ప్‌లైన్ 1098,మహిళా హెల్ప్ లైన్ 181, సమీకృత నెంబర్ 112 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు,పారా లీగల్ వాలంటీర్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, న్యాయసేవాధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాపురంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 29)

మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో శనివారం గ్రామ పార్టీ అధ్యక్షుడు చక్రవర్తుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చక్రవర్తుల విజయ్ కుమార్ సర్పంచ్ కుమారులు యువ నాయకులు వినోద్, వెంకటేష్, నీటి సంఘము సర్పంచ్ కొల్లి శేషయ్య, నీటి సంఘము ఉప సర్పంచ్ బొజ్జా చంద్ర శేఖర్, మందాడి చిన్నవెంకయ్య, నక్క మస్తాన్, కోడిపిల్ల కల్లియ్య, రేషన్ డీలర్ కాకు ప్రసాద్, కాకు రమణయ్య, కేశవరం గంగాధర్, చల్లా వెంకటయ్య దేవాండ్ల తిరుపతయ్య నక్క ప్రసాద్, నక్క శ్రీను, దేవాండ్ల వెంకటేశ్వర్లు, దేవాండ్ల వెంకయ్య, బొజ్జా మోహన్, కొల్లి కౌసలమ్మ, ధనమ్మ సురేష్, లక్ష్మి కాంతమ్మ, రమణమ్మ , ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ నాయకులు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 29)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 33వ డివిజన్, నేతాజీ నగర్‌కు చెందిన వైసీపీ నాయకులు వనం శ్రీరాములు, గొలగమూడి నారాయణ, గిరీష్, విజయలక్ష్మి, రమాదేవి, అల్లాబక్షు, సుధాకర్, భాస్కర్, శ్రీకాంత్, వారి మిత్రబృందం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో టీడీపీలోకి చేరారు. తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి వారిని ఆహ్వానించారు. కార్యక్రమంలో 33వ డివిజన్ ఇంచార్జ్ కరణం హజరత్ నాయుడు, 32వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్, టిడిపి నాయకులు క్రాంతి, పాలకీర్తి రవి, నాని, చిరంజీవి, అలగల ప్రభాకర్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.